నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | జనవరి 05, 2024 | www.navatelangana.com

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. టీఎస్ యుటిఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో ఆ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పై తనకు అవగాహన ఉందని ఈ సమస్య లు అన్ని, ముఖ్యమంత్రి దగ్గర ప్రస్తావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాస చారి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాసరెడ్డి, అడావత్ చిన వెంకన్న, చంద్రశేఖర్, మండల శాఖ బాధ్యులు, వేదశ్రీ, కట్ల మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, సామ సైదులు, దాశివ, కే నాగయ్య, పులి సత్యనారాయణ, శ్యాం కుమార్, కోట నాయక్, నెహ్రూ, ప్రశాంతి, హరిణి, శాంతాబాయి పాల్గొన్నారు.

పోడు భూముల సమస్యలను పరిష్కరించండి



నవతెలంగాణ-పెద్దవూర

పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు గురువారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోడుభూముల సమస్యలు పరిష్కరించాలని, కొత్తగా ఏర్పాటు చేసిన తాండ గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీగా గుర్తించి నిధులు ఇవ్వాలన్నారు. అదేవిధంగా కొత్త గ్రామ పంచాయతీలలో కొత్త డీలర్ షాప్ ఏర్పాటు చేసి, రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఎస్టీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని 6 శాతం నుంచి 10 రిజర్వేషన్ పెంచాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగాలలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అమలు చేయకుంటే భర్తీ చేస్తున్న 84 వేల ఉద్యోగాల్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు.

అన్ని గ్రామాలకు ఆర్టీసీ సౌకర్యం కల్పించాలి

- గ్రామాలలో బెల్ట్ షాపులను ఎత్తివేయాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-నల్గొండటౌన్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని దొడ్డికొమరయ్య భవనంలో ఐద్వా జిల్లా విస్తృతస్థాయి సమావేశం పొలే బోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం డ్వాక్రా మహిళల కోసం నవంబర్ 2001 అప్పటి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రభుత్వం అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టిందని, తర్వాత వచ్చిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అభయ హస్తం పథకాన్ని ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు. బకాయి పడ్డ రూ.600 కోట్ల అభయ హస్తం డబ్బులను మహిళల బ్యాంక్



అకౌంట్లలో జమ చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. గ్రామాలలో బెల్టు షాపులను ఎత్తివేసి, ఉపాధిహామీ పథకాన్ని బలోపేతం చేసి ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులైన వారందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ..

ఉపాధి హామీ సమస్యలు, రేషన్ సమస్యలు, పొదుపు గ్రూపుల సమస్యలపై సర్వేలు చేసి ప్రభుత్వానికి త్వరలో మెమోరండం అందజేస్తామని పేర్కొన్నారు. ఆ సమస్యలను అధికారులు పరిష్కరించకపోతే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా సరోజ, కొండ అనురాధ, ఐద్వా ఆఫీస్ బేరర్స్ చనబోయిన నాగమణి, తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, కారంపూడి ధనలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు చనగాని సైదమ్మసుల్తానా, వసంత, శశికళ, జంజిరాల ఉమా, బోల్లపెల్లి మంజుల, వర్ష, వరంగంటి సంధ్యారాణి, సుజాత, భాగ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి



నవతెలంగాణలి-నల్లగొండ కలెక్టరేట్

అంధుల లిపి నిర్మాత లూయిస్ బ్రెయిలీ 215 జన్మదిన వేడుకలను కలెక్టరేట్లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి కెవి కృష్ణవేణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిణి కాళిందినిలు పాల్గొని మాట్లాడారు. నేటి ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాల గురించి ఆలోచిస్తూ 175 ఏళ్ల క్రితమే అంధ సమాజం కోసం లూయిస్ బ్రెయిలీ ముందుచూపుతో ఆలోచించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్తమ అంధ ఉద్యోగి బాలయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు క్రాంతి కుమార్, సైదులు, మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ సిబ్బంది శ్రీహరి, వెంకటరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

వెలిమినేడు గ్రామాన్ని మండలంగా చేస్తాం: ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిట్యాల టౌన్

మండల పరిధిలోని వెలిమినేడు గ్రామాన్ని మండలంగా చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం వెలిమనేడు గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు వెలిమినేడును మండలంగా చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని ఆరున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డులు లేకున్నా అన్ని పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, తహసిల్దార్ దశరథ నాయక్, వెలిమినేడు సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ పాపయ్య, ఎంపీటీసీలు దేశ బోయిన స్వరూప నరసింహ, దేవరపల్లి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి ఎస్ఐ సైదాబాబు సస్పెండ్



నవతెలంగాణ-నార్కట్ పల్లి

నార్కట్‌పల్లి ఎస్ఐ సైదాబాబు గతంలో చిట్యాల, మర్రిగూడ మండలాల్లో పనిచేసే క్రమంలో పేకాటరాయులకు సపోర్ట్ చేశాడనే దానిపై విచారణ చేసిన ఐజి గురువారం ఎస్ఐ సైదాబాబుని సస్పెండ్ చేస్తూ ఐజి తరుణ్ జోష్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ఎస్పీ అపూర్వరావు నాలుగు రోజుల క్రితం విఆర్‌కి అటాచ్ చేసినట్లు సమాచారం. పేకాట ఆడుతున్న వారికి సపోర్ట్ చేసివారినుండి లబ్ధి పొందినట్లు ఎస్పీకి ఆధారాలు అందాయని ఎస్ఐ అక్రమాలు బయటపడడంతో సస్పెన్షన్ వేటు పడింది. గతంలో మిర్యాలగూడలో పనిచేస్తూ సస్పెండ్ అయిన దాఖలాలూ ఉన్నాయి.

మేస్ చార్జీలు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఇన్‌వార్డ్ సెక్షన్లో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం గత సంవత్సరం మార్చి నుంచి విద్యా సంవత్సరం 2023-2024 జనవరి వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని ఆవేదన చెందారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే బకాయిలో వున్నా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలని, గత ప్రభుత్వం పెంచుతామని చెప్పిన సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

అంగట్లో.. అభయహస్తం !

- జిరాక్స్ సెంటర్ల అప్లికేషన్స్ దందా



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

అభయహస్తం అప్లికేషన్స్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం జిరాక్స్ సెంటర్ నిర్వాహకులకు నల్లగొండ జిల్లాలో పండుగగా మారింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం జిరాక్స్ సెంటర్ నిర్వాహకులకు పండుగగా మారింది. జిల్లాలోని వివిధ గ్రామాలలో ధృవపత్రాల జిరాక్స్ కోసం జిరాక్స్ సెంటర్‌లను ఆశ్రయిస్తున్న లబ్ధిదారులు ఒక్కో జిరాక్స్ కాపీకి అందినకాడికి దోచుకుంటున్నారు. దీనికి తోడు నిబంధనలకు విరుద్ధంగా అభయహస్తం అప్లికేషన్ ఫారాలు జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు విక్రయించడం కొసమెరుపు. బహిరంగానే అభయహస్తం అప్లికేషన్ ఫారాలు విక్రయించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని జిరాక్స్ సెంటర్ వాళ్లు రూ. 50 నుంచి రూ.100 వరకు అప్లికేషన్ ఫామ్స్ విక్రయించి తమ గల్ల బుడ్డీలను నింపుకుంటున్నారని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. అభయహస్తం అప్లికేషన్స్ జిల్లా వ్యా ప్తంగా విచ్చల విడిగా జిరాక్స్ సెంటర్‌లలో విక్రయిస్తున్న అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా మీసేవ సెంటర్లో ఎలాంటి అప్లికేషన్ ఫామ్స్ విక్రయించరాదని మీసేవ సెంటర్లకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ కొందరూ జిరాక్స్ సెంటర్ వాళ్ళు ఇష్టానుసారంగా అధిక ధరలకు అప్లికేషన్ ఫామ్స్ విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వేములపల్లి

నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వేములపల్లి, శెట్టిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, సర్పంచులు మజ్జిగ పద్మ సుధాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్,ఎంపీటీసీలు పల్ల వీరయ్య, చల్లబట్ల చైతన్య ప్రణీత్ రెడ్డి, నయాబ్ తాసిల్దార్ నిర్మల, నాయకులు బూషిరెడ్డి వెంకట్ రెడ్డి, రేగట్టె రవీందర్ రెడ్డి,పల్ల సోమమ్మ పాల్గొన్నారు.



మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసులు

వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 21మంది మైనర్లు

వారి తల్లదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ :ట్రాఫిక్ సిఐ డానియల్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మైనర్ల వాహనాలు నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ డానియల్ తెలిపారు. వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 21మంది మైనర్లకు వారి తల్లదండ్రుల సమక్షంలో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నందు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు తెలిసితెలియని వయస్సులో వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు కారకులు అవుతున్నారని పేర్కొన్నారు. కావున ప్రతి తల్లితండ్రులు 18 సంవత్సరాలలోపు పిల్లలకు, లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని అన్నారు. ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రుల పైన కేసులు నమోదు చేయపడుతాయని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాదాలకు గురి కాకుండా పాటించాల్సిన నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన, విద్యార్థులకు రోడ్డు సంకేతాలు, లేన్ క్రమశిక్షణ, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, డ్రైవింగ్ నైపుణ్యాల గురించి వివరించారు.

20 లోపు సీఎంఆర్ పూర్తి చేయాలి

మిల్లర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 20 లోపు సీఎంఆర్ బియ్యాన్ని అప్పజెప్పాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 69 రైస్ మిల్లుల నుండి 2,100 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉందని 20 లోపు ఎఫ్సీఐలకు అప్పగిపాలని ఆదేశించారు. సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించవద్దని అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్ణీత గడువులోపు సీఎంఆర్ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఎఫ్సీఐ గోదాములను పరిశీలించారు. సకాలంలో ఏసీలు వస్తున్నాయా లేదా అన్లోడింగ్ జరుగుతుందా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు ఆర్డిఓ చెన్నయ్య సివిల్ సప్లై డిటి జావేద్ ఆర్ ఐ సురేందర్ సింగ్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌడ్ శ్రీనివాస్ కార్యదర్శి వెంకటరమణ చౌదరి మిల్లర్లు అధికారులు పాల్గొన్నారు.

ఎంపీఎల్ ఫ్యాక్టరీ పనులు ఆపాలంటూ వినతి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎంపీఎల్ ఫ్యాక్టరీ విస్తరణ పనులు ఆపాలని, వెలిమినేడు ప్రాంతంలో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కుని రద్దు చేయాలని కోరుతూ గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. ఎంపిఎల్ ఫ్యాక్టరీ వల్ల ఈ ప్రాంతంలో శబ్ద వాయు కాలుష్యము ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వడ్డేపల్లి శివప్రసాద్, అంతటి సాయికుమార్, కూరాకుల శివకుమార్, మేడి ప్రవీణ్, కంచుకొమ్ముల దయాకర్, గుర్రం దేవరాజ్, పగడాల నవీన్, కోరగోని దుర్గాప్రసాద్, సామ భరత సింహారెడ్డి, గుండపల్లి సైదులు, మహంకాల మహేష్, ప్రసాద్, ముప్పిడి ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సభలు పకడ్బందీగా నిర్వహించాలి

ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సభలను పకడ్బందీగా నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొతలూరు గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్పెషల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీఓ విజయకుమారి, సర్పంచ్ నులక శోభ రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి, గడ్డం పల్లి వినయ్ రెడ్డి, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దీక్షిత్ కుమార్, మాజీ సర్పంచ్ వదిరెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు పగడాల నాగరాజు, సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, మునిలాల్, కొట్టె పరమేష్, కార్యదర్శి మునీర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..

మండల పరిధిలోని మల్లేవాణి కుంట తాండా, పుల్యా తండాలకు చెందిన రమావత్ గణ్య, రమావత్ కేశవులు, రామావత్ నాగరాజు, ముడావత్ బుజ్జి, ప్రభాకర్ రమావత్ పాండు డిశంబర్ 25న నిడమానూరు మండలం వేపంపాహడ్ స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం నాగార్జున సాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డివారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరమర్శించి వారి కుటుంబలకి ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, గడ్డంపల్లి వినయ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు గిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, కిలారి మురళి యాదవ్, సల్ల హనుమంత్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్తి శీను, గుంటూరు రాములు, వెంకట్ నాయక్, లాలూ నాయక్, లక్ష్మణ్ నాయక్, బాబు నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు లేకుంటే ఈ సృష్టి లేదు : ఎంపీపీ



నవతెలంగాణ-నకిరేకల్

మహిళలు లేకుంటే ఈ సృష్టి లేదని ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పేర్కొన్నారు గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటిసమాజం గర్భంలో ఆడశిశువుఅని తెలితే గర్భంలోనే వారిని చంపేస్తున్నారన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. పురుషులు స్త్రీల పట్ల గౌరవంతో మెలగాలని, ఆడపిల్లలను తల్లిదండ్రులు ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా స్త్రీల అభ్యున్నతికి అనేకరకాలైన అవకాశాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

6 గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం



నవతెలంగాణ-కేతపల్లి

ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పారు. కేతపల్లి మండలంలోని మండల కేంద్రంలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాల శేఖర్ ఎంపీడీవో వై హరికృష్ణ తాసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ బోల వెంకటరెడ్డి సర్పంచి జటంగి ముత్తమ్మ ఉప సర్పంచ్ అవ్వారి హేమలత మాజీ జెడ్పిటిసి సభ్యురాలు జటంగి లక్ష్మమ్మ వెంకట నరసయ్య యాదవ్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వివిధ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల ధర్నా, ర్యాలీ



నవతెలంగాణ-కట్టంగూరు

కాంగ్రెస్ సర్కారు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో తమకు ఉపాధి తగ్గిపోయిందంటూ..

గురువారం కట్టంగూరు మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు ధర్నా చేసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. అనంతరం భిక్షాటన చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగేష్ ,కార్యదర్శి దాసరి ప్రవీణ్, ఎండి లతీఫ్, నార్కట్పల్లి అధ్యక్షుడు కొప్పు రాములు, తండు నాగయ్య, చంద్రయ్య, గోపాల్, శేఖర్, సైదులు, బద్దం శీను, సత్తయ్య శీను, రవి, వెంకన్న, అంజి, నాగరాజు, యాదగిరి, రామలింగం, వెంకటేశం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధే లక్ష్యం

కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 700 మంది విద్యార్థులకు మాదిరి ప్రశ్నపత్రాలు పంపిణీ



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధి కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, మొండె వెంకట్‌లు అన్నారు. గురువారం మండలములోని తడకమళ్ళ, ఉట్లపల్లి, యాదగిరి పల్లి, ఆలగడప, షాబునగర్, నంది పహాడ్, బాలికల ఉన్నత పాఠశాల, బకళ్వాడి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల యందు విద్యనభ్యసిస్తున్న 700 మంది పదవ తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో మాదిరి ప్రశ్నాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా దేనికైనా సర్దుకుపోయే మనస్తత్వం కలిగి ఉంటారని, భవిష్యత్తులో ఆ మనస్తత్వమే ఉత్తమ పౌరులుగా ఎదగడానికి సహకారం అందిస్తుందని, అట్లాంటి విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధి కోసం కస్తూరి ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తుందని పేదవారు విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతోనే ఈ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బాలు నాయక్ సభ్యులు మహేష్, నవీన్, రామకృష్ణ జహంగీర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి పరమేశ్వర్, ధర్మ నాయక్, చాపల శ్రీనివాస్, లక్ష్మి , తిరుపతి, వంకాయల శ్రీనివాస్, నారాయణరెడ్డి, కేజీబీవీ ఎస్ఓ పార్వతి ఉపాధ్యాయులు జానయ్య, సయ్యద్ హుస్సేన్, రాజు, నాగలత, విజయలక్ష్మి, నాగమణి, భగవాన్ నాయక్, కర్నాటి శీను, డి వెంకటేశ్వర్లు, రాజు, రహీం, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ కృష్ణ కాంత్, వీరనారాయణ, కాటయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రెటరీ మాణిక్ రాజ్ పిలుపు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శి, వికసిత్ భారత్ జిల్లా ప్రభారీ కె.మానిక్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ జిల్లా దోమలపల్లిలో వికసిత్ భారత్ యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కుటుంబాలకు సామాజిక భద్రత కల్పిస్తాయని పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర పథకాలు చేరువ చేయాలనే ఉద్దేశంతో వికసిత్ సంకల్ప యాత్ర మొదలు పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ శ్రవణ్, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్, వికసిత్ భారత జిల్లా కోఆర్డినేటర్లు శ్రీదేవి రెడ్డి, చంద్రశేఖర్ వైద్య శాఖతో పాటు, బ్యాంక్ అధికారులు పాల్గొని పీఎం జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, పీఎం కిసాన్, పీఎం అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన, పీఎం కిసాన్ తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని గ్రామస్తులు వీక్షించారు. 2024 నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు ప్రభుత్వ పథకాలు పై ప్రచురించిన బ్రోచర్లను విడుదల చేశారు. కార్యక్రమానికి ముందు వైద్య శిబిరంతో పాటు ఉచిత గ్యాస్ కనెక్షన్, సామాజిక బీమా పథకాల జారీ చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆధార్ వివరాల సవరణ కోసం సెంటర్ పెట్టారు. కార్యక్రమంలో వివిధ పథకాలతో లబ్దిపొందిన పలువురు తమ అనుభవాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వెంకన్నకే భువనగిరి ఎంపీ సీటు ఇవ్వాలి



నవతెలంగాణ-మద్దిరాల

భువనగిరి పార్లమెంటు స్థానాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ కే టికెట్ కేటాయించాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధినాయత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రము లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధత తో పని చేసిన నాయకుడని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తూ బడుగు బలహీన సామాజిక వర్గ నాయకుడిగా ఉన్న చెవిటి వెంకన్న యాదవ్ కు ఎంపీ సీటు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు,వెంకన్న,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మమునూరి ఉపేందర్ గౌడ్, మద్దెల భిక్షపతి, యేలేటి శ్యామ్ రెడ్డి,మహేందర్,ఎల్లేష్, యకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



నవతెలంగాణ-మునగాల

ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి అన్నారు.గురువారం మునగాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం లో ఆయన తాహశీల్దారు పి.ఆంజనే యులు కు దరఖాస్తును అందించి మా ట్లాడారు.ఆరు గ్యారెంటి పథకాల కోసం ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తు న్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నిక లకు ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాల ను అమలు చేసే విధంగా సత్వరమే చ ర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వేసంగి సీజన్ లో రైతులు రైతు బంధు అందక పెట్టుబడులు కోసం తిప్పలు పడుతు న్నారని గుర్తుచేశారు.వెంటనే రైతు బంధు నిధులను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్,లకుమారపుప్రసాద్, వెంకన్న, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలనపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-చివ్వేంల

గురువారం చివ్వేంల మండలంలోని వట్టి ఖమ్మం పహాడ్ గ్రామంలో రైతు వేదిక వద్ద జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల పరిశీలించారు. దరఖాస్తులోని అంశాలను కలెక్టర్ స్వయంగా అవగాహన పరిచారు.ప్రతి దరఖాస్తును రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. దరఖాస్తులన్నీ జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను నుండి దరఖాస్తులను ఒక క్రమ పద్ధతిలో స్వీకరించాలని తెలిపారు.ప్రజా పాలన సభల వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డస్కులలో దరఖాస్తుదారులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో 764 కుటుంబాలకు గాను 452 దరఖాస్తులు ఇప్పటివరకు అందజేసినట్లు తెలిపారు.

ఆదుర్తి విజయలక్ష్మి మరణం తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రముఖ వైద్యులు, డాక్టర్ ఆదుర్తి రామయ్య సతీమణి విజయలక్ష్మి మరణం వారి కుటుంబానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం స్థానిక నివాసంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆదుర్తి విజయ లక్ష్మీ భౌతికకాయాన్ని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి పులమాలవేసి నివాళి అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణంలో డాక్టర్ ఏపీ విట్టల్ పేద ప్రజలకు సేవ చేసేందుకు ప్రజా వైద్యశాలను ప్రారంభించారని, ఆ వైద్యశాల ఎన్నో దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలకు వైద్య సహాయాన్ని నిస్వార్థంగా అందించారన్నారు. విటల్ అనంతరం వారి సహోదరుడు అయిన డాక్టర్ రామయ్య ప్రజా వైద్య సేవలను కొనసాగిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వారి కుటుంబానికి పార్టీకి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అనేక సంవత్సరాలు పార్టీకి సానుభూతి పరుడుగా ఉంటూ అనేక సందర్భాలలో పార్టీకి డాక్టర్ రామయ్య కుటుంబం సహాయ, సహకారాలు అందించిందన్నారు. డాక్టర్ రామయ్య భార్య విజయలక్ష్మి



మరణించడం దురదృష్టకరమని వారి కుటుంబానికి పార్టీ జిల్లా కమిటీ పక్షాన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, ఎల్గూరి గోవింద్, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, నాయకులు చెరుకు సత్యం, మామిడి సుందరయ్య, డాక్టర్ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మందుల సామెల్

నవతెలంగాణ-తిరుమలగిరి

తనను ఎమ్మెల్యేగా గెలిపించిన తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తనను ఈ ప్రజలు తన 22 సంవత్సరాల తెలంగాణ ఉద్యమ సేవలను గుర్తించి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారని ఈ ప్రాంత ప్రజలకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటారని చెప్పారు. ఇందుకు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలుగా చేసిన అవినీతి అక్రమాలు, గుండాయిజమే కారణమని అని చెప్పారు. స్థానిక అవసరాల కోసం ప్రజలు ఇల్లు నిర్మించుకోవడానికి ఇసుకను తరలించుకోవాలని కోరారు. ఇసుక తరలించడానికి ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి తో తాను ఇల్లు నిర్మించుకున్నట్టు ఒక ఫోటో తీసి ధ్రువీకరణ పత్రము అందజేసిన అనంతరమే ఇసుకకు అనుమతి ఇవ్వాలనికోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఈ ప్రాంతంలోని ఇసుక దోచుకున్నాడని అని చెప్పారు. ఇసుక దొళారులను తరిమికొట్టడానికే తాను ఉద్యమం చేశానని అందుకు ప్రజలు తనను గుర్తించి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించారని ఆయన చెప్పారు. తాను తాటిపాముల ప్రజలకు రుణపడి ఉంటానని ఆయన చెప్పారు. తిరుమలగిరి వరకు రోడ్డు నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్, నాయకులు మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, పేరాల వీరేష్, జిమ్మిలాల్ పత్తేపురం సుధాకర్, నాయిని కృష్ణ పాల్గొన్నారు.

ఐదవ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-తుంగతుర్తి

లిచివరి తేదీ జనవరి 6-గిరిజన గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తుంగతుర్తి గిరిజన గురుకుల బాలికల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, 2023-24 విద్యా సంవత్సరంలో నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని అన్నారు. విద్యార్థులు జనవరి 6లోగా ఆన్లైన్లోనే దరఖాస్తులను సమర్పించాలన్నారు.వీరికి ఫిబ్రవరి 11న రాత పరీక్ష నిర్వహించి మెరిట్,రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆన్లైన్లో https://tgcet.cgg.gov.in దరఖాస్తులు చేయాలన్నారు. వివరాలకు 180042545678 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి ఐదు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తారని నేరేడుచర్ల మున్సిపాలిటీ పదో వార్డ్ కౌన్సిలర్ నూకల సుగుణ అన్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో 13 వార్డులలో, ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో గురువారం ఆమె పాల్గొన్నారు.పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు ఫారాన్ని నింపి సంబంధిత అధికారులకు ఇచ్చి ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు,మేనేజర్ అశోక్ రెడ్డి, కౌన్సిలర్స్,షేక్ భాష, కుంకు సులోచన, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ కుంకు శ్రీను, తునికపాటి మల్ల చారి, బత్రోతు సతీష్, వార్డు ఆఫీసర్ అంగన్వాడి టీచర్లు, ఆశాలు, ఆర్.పిలు, తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు కాకముందే టిఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ 100 రోజుల్లో వందశ్శాతం కచ్చితంగా అమలు అవుతాయని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని, పదేళ్లలో వివిధ శాఖలలో దాదాపుగా 7 లక్షల కోట్ల అప్పులు చేశారని, వారి నిరంకుశ పరిపాలనలో భాగంగా దానికి స్వేత పత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఉద్యమ బిడ్డ స్థానికుడు అయిన మందుల సామేలు ను ప్రజల ఆశీర్వదించి పట్టం కట్టారన్నారు. అటువంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మరో మరో అవాకులు చివాకులు పేలితే పొలిమేరలోకి అడుగుపెట్ట నియమన్నారు. దళిత బందులో తిరుమలగిరి మండలంలో జరిగిన అవినీతిపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్,జిల్లా ఉపాధ్యక్షుడు మూల రవీందర్ రెడ్డి, నాయకులు కందుకూరి లక్ష్మయ్య ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, సంకేపెల్లి కొండల్ రెడ్డి, శాతవాహనరావు, జిమ్మిలాల్,బత్తుల శ్రీను, రాజిరెడ్డి, పత్తేపురం సుధాకర్, తిరుమణి యాదగిరి, హీరూ నాయక్, దిలీప్, ఎల్సోజు నవీన్, గాదరబోయిన లింగయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది అని విద్యుత్ రూరల్ ఏఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో గురువారం విజ్ఞప్తి చేశారు. సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ లో భాగంగా 11 కెవి విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతున్నందున మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

తల్లిదండ్రులను మర్చిపోవడం బాధాకరం

నవతెలంగాణ-కోదాడరూరల్

నేటి సమాజంలో పిల్లలు కన్న తల్లిదండ్రులను మరిచిపోవడం బాధాకరమైన విషయమని సీనియర్ సిటిజన్స్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం పైన నిర్మించిన సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం భవనమును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో వయోవృద్ధులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నవమాసాలు కష్టపడి కనిపించిన పిల్లలు వృద్ధాప్యంలో తమను చూసుకోవడం లేదంటూ ఎంతోమంది తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రభుత్వాలు కూడా వయోవృద్ధుల చట్టాల పట్ల అలసత్వం వహిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సహకరించిన దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు గడ్డం నరసయ్య, స్థానిక కౌన్సిలర్ కొల్లా ప్రసన్న లక్ష్మీ కోటిరెడ్డి, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, జిల్లా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,ఎం వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, హమీద్ ఖాన్, చిగురుపాటి వరప్రసాద్, రఘువరప్రసాద్, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.



ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ల అందజేత

నవతెలంగాణ- కోదాడరూరల్

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెండు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు హెచ్పీసీఎల్ పైప్ లైన్ సమస్త అందించినట్లు ఓ ప్రకటనలో గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగాడాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు అందజేసిన హెచ్పిసిఎల్ సంస్థకి ధన్యవాదాలు తెలిపారు. హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ డిజియం అంకయ్య పిహెచ్ సి కి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు అందజేసి వాటి ప్రాముఖ్యతను అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్పీసీఎల్ ఆఫీసర్ గౌతమ్ రాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

6వరోజు 51,547 దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

ప్రజాపాలన కార్యక్రమం ప్రజలకు ఒక వేదిక అవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం ఆరవ రోజు ప్రజల నుండి 51,547 దరఖాస్తులు స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 46 గ్రామ పంచాయతీలలో 41,302 దరఖాస్తులు అలాగే 17 మున్సిపాలిటీ వార్డులలో 10,245 దరఖాస్తులు మొత్తం 51,547 దరఖాస్తులు స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు అభయ హస్తం దరఖాస్తులు అందక ఇబ్బందులు పడవద్దని అలాగే ప్రజా పాలన కార్యక్రమంలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అలాగే అన్ని కౌంటర్ల వద్ద పారదర్శకతతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి తదుపరి ప్రజలకు రసీదులు అందించాలని పేర్కొన్నారు. ప్రజాపాలనలో మెడికల్ స్టాల్స్ , హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల పూరింపులో ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు ఎక్కువగా సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. అదేవిదంగా నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు అన్ని కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అన్ని కేంద్రాలలో నియమించిన సిబ్బంది నిర్దేశించిన సమయం వరకు విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

ప్రజా పాలన గ్రామసభను సందర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-చివ్వెంల

సేవాలాల్ తండాలో జరుగుతున్న ప్రజా పాలన గ్రామసభనుమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి. సందర్శించి, మాట్లాడారు.పలు కార్యక్రమాలలో స్పెషల్ ఆఫీసర్లు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాసరావు, తహసీల్దార్ రంగా రావు, ఎంపీడీఓ లక్ష్మి సర్పంచులు బోయిల కృష్ణ, కలకొండ కరుణ, గుగులోతు కవిత అనిల్, పుట్ట గురువేందర్,ఎంపీవో గోపి, డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ, వెటర్నరీ డాక్టర్ సంతోష్, మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న నాయక్, చింతమల రమేష్, వేములపల్లి వాసుదేవరావు,గాయం చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ రావు, ఏడుకొండలు, హరికృష్ణ, వెంకన్న, రామ ఎల్లయ్య, సైదులు, వెంకన్న, యల్కపల్లి వెంకన్న , వెన్న మధుకర్ రెడ్డి , జంపాల అంజయ్య , యల్కపల్లి సైదులు , గోగుల శ్రీను ,వీరబోయిన సైదులు యాదవ్ ,యల్కపల్లి సుధాకర్ ,గోగుల సైదులు ,చెరుకుపల్లి కిరణ్ , చీమ అవినాష్ , వీరబోయిన మహేష్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు ఊపిరి పోసింది కమ్యూనిస్టులే

నవతెలంగాణ -హుజూర్ నగర్

ఉద్యమాలకు ఊపిరి పోసింది కమ్యూనిస్టులే అని సీపీఐ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పస్య పద్మ అన్నారు గురువారం పట్టణంలోని పస్యా వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆమె పాల్గొని మాట్లాడారు పస్యా వెంకట్ రెడ్డి కుటుంబం సాయుధ పోరాటం నుండి నేటి వరకు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు అమరవీరుల ఆశయాల సాధించాలంటే వెంకట్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత విచ్ఛిన్న రాజకీయాలకు పాల్పడుతుందన్నారు విద్య వైద్య రంగాలకు బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తుందని విమర్శించారు ఇండియా కూటమిలో ఉన్న 38 పార్టీలు బిజెపికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవేళల రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రశా వెంక రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అన్నారు పస్యా వెంకట్ రెడ్డి రామిరెడ్డి కన్నమ్మ కుటుంబ సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన కంబాల శ్రీనివాస్ ధూళిపాల ధనుంజయ నాయుడు పోకల వెంకటేశ్వర్లు మేకల శ్రీనివాస్ దేవరం మల్లేశ్వరి కే వి ఎస్ మూర్తి కొప్పోజు సూర్యనారాయణ కోటమ్మ జడ శ్రీనివాస్ ఎల్లావుల రమేష్ జక్కుల రమేష్ గోపబోయిన వెంకయ్య సిపిఎం పార్టీ నాయకులు నాగవరపు పాండు దుగ్గి బ్రహ్మం కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి మాజీ సర్పంచులు గొట్టే రామయ్య సూర్యప్రకాశరావు టీటీడీ బోర్డు డైరెక్టర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రామతార అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ 215 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనంలోనే చూపు కోల్పోయినప్పటికీ ఏమాత్రం కృంగిపోకుండా తనలాంటివారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిని తయారుచేసి అభివృద్ధి చేశారని ఆమె అన్నారు. బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళు కోల్పోయి అంధుడిగా మారారని అన్నారు. అందులో చదవగలిగే రాయగలిగే లిపి తయారీకి తన వంతు కృషి చేసి విజయం సాధించాడని ఆమె అన్నారు . అందులో పుస్తకాలను స్పర్శ తో గుర్తుపట్టి చదివేందుకు వీలుగా చుక్కలు ఉండాలని నిర్ణయానికి వచ్చి బ్రెయిలీ లిపి



సాధించి ప్రపంచంలో ఉన్న అందులకు దేవుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి మామిడి వెంకన్న, ఉపాధ్యాయులు చంద్రశేఖర్,గురువయ్యవంశి, దాచేపల్లి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్ మల్లు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

40కి పైగా సంఘాలకు బట్టలు ఇవ్వలేదు

- పాత కమిటీని వెంటనే రద్దు చేయాలి,
- కొత్త కమిటీని వేసేందుకు సిద్ధపడాలి: సీనియర్ పాస్టర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ సంవత్సరం క్రిస్మస్ పండుగ సందర్భంగా పేదవాళ్లకు ప్రభుత్వం వారు ఇచ్చిన క్రిస్మస్ దుస్తులను నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 40 మంది కి పైగా పాస్టర్ల సంఘాలకు దుస్తులు అందలేదని సీనియర్ పాస్టర్లు రెవరెండ్ డాక్టర్ సాల్మన్ రాజు,జాన్ మార్క్,జాన్ పాల్ లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో కూడా చాలాసార్లు ఇలాంటి సందర్భాలు జరిగాయని తమ సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నామని తెలిపారు. అంతగా సంఘాలు లేని వాళ్లకు ఎక్కువ సంఖ్యలో బ్యాగులు పంచుకొని పెద్ద సంఘాలకు తక్కువ సంఖ్యలో బ్యాగులు ఇవ్వడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ ప్రస్తుతం నాయకత్వం వహించిన వాళ్ల అవగాహన లేక నిర్వహిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా పట్టణ, నియోజకవర్గ కమిటీలు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లే నాయకత్వం వహించడం కాకుండా వెంటనే ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీలను రద్దు పరచి కొత్త కమిటీలు వేసేందుకు నియోజకవర్గ ,పట్టణ పాస్టర్ లందరూ సంసిద్ధం కావాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వాళ్లు ఎవరూ పట్టించుకోక పోవడంతో తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఇది చాలా మంది పాస్టర్లకు ఇష్టం లేదని తెలిపారు. బట్టల పంపిణీ విషయంలో పీస్ కమిటీ వారు నిర్వహించిన కార్యక్రమాల విషయంలో తప్పనిసరిగా లెక్కలు చెప్పాల్సి ఉంటుందన్నారు.పాత కమిటీ రద్దు కాకపోతే కొత్త కమిటీని తామే వేసేందుకు అందర్నీ సమయాతపరుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ పాస్టర్లు రెవరెండ్ గాబ్రియల్, రెవరెండ్ హజరియా, రూబెన్, రెవరెండ్ బాబురావు, ప్రేమ్ కుమార్, స్పర్జన రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

అభయహస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



అభయ హస్తం పథకం కింద 6 గ్యారంటీల పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 గ్యారంటీల పథకం పేదలకు వరం లాంటిదని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అవసరాలు సమస్యలు తీర్చేందుకే ప్రజల వద్దకు వెళ్లి ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల ను అమలు తెచ్చేందుకు అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా మహాలక్ష్మి,గృహలక్ష్మి, రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, నోడల్ ఆఫీసర్ జగ్గు నాయక్, స్పెషల్ ఆఫీసర్ గురువయ్య తో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మంత్రి లేఖ అవాస్తవం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తనకు అప్పగించాలని సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసినట్లు వచ్చిన వార్తలో వాస్తవం లేదని జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇలాంటి వార్తలను నమ్మవద్దని మంత్రి హెచ్చరించారని పేర్కొన్నారు.

గ్యారంటీల పథకాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-అర్వపల్లి

తెలంగాణ లో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలి లకు సంబంధించిన పథకాల ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ అన్నారు మండలం లోని. సూర్యనాయక్ తండా. లో ఏర్పాటు చేసిన గ్రామ సభ లో పాలుగొని ప్రభుత్వం పెట్టిన ఆరు గ్యారెంటీ లు ప్రజలు వినియోగించు కోవాలి తెలియజేశారు లి ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ స్వాతి రవీందర్ నాయక్. ఎంపీటీసీ . బిక్కు.ఎంపీఓ సందీప్ కుమార్. ఏ ఇ అశోక్.వెటర్నరీ డాక్టర్. అర్జున్. కార్యదర్శి. రాజశేఖర్ . అధికారులు గ్రామ ప్రజలు పాలుగోన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్ కోరారు. గురువారం మండలంలోని కోడూరు పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించి విద్యార్థులనుఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాబు మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- తిరుమలగిరి

టీఎస్‌యూటీఎఫ్ తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణములో టీఎస్ యుటిఎఫ్ వాల్ క్యాలెండర్ 2024ను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దామర శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని తమ ఆవాస ప్రాంతంలోని విద్యార్థుల సంఖ్యను పెంచుటకు వేసవి కాలంలోనే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల ఎన్రోల్మెంటును పెంచాలని,తరచుగా వారి తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించారు. జిల్లా కార్యదర్శి సున్నపోజు సోమయ్య మాట్లాడుతూ ఈ నెలలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం తిరుమలగిరి మండల కేంద్రం బాలాజీ గార్డెన్లో నిర్వహించడం జరుగుతుందని .ఈ సమావేశానికి నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ విచ్చేయుచున్నారు. కావున ఉపాధ్యాయులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న, ప్రధాన కార్యదర్శి విఎల్ఎన్ చార్యులు, జానయ్య, ఎల్లయ్య, రవీందర్, వీరన్న, కాటి వెంకన్న, ఆర్ శ్రీనివాస్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, వెంకన్న, సైదులు, వీరస్వామి నరేష్ తదితర ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు

నవతెలంగాణ -కోదాడరూరల్

హుజుర్ నగర్ రోడ్డులో గల కోదాడ బైపాస్ పక్కన గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం నందు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప, శివ, సర్వదీక్ష స్వాములకు సన్నిధానంలో 300మంది స్వాములకు అన్నదానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గాలి శ్రీనివాస్ నాయుడు, బర్మవత్ సీతారాం సింగ్, గడ్డం వెంకట సూర్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన సద్వినియోగం చేసుకోండి

● ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి మండల ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ దరఖాస్తులను అందజేయాలన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో బాల శంకర్, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, సర్పంచ్ కోట అంజిరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికలో బ్రహ్మకుమారి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కేఎంవి జగన్నాథ రావు బ్రహ్మకుమారిస్ ఆవిష్కరించిన నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం ఆవిష్కరింపజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆధ్యాత్మిక విలువలతో కూడిన క్యాలెండర్ ఇవ్వటం జరిగింది.తహసిల్దార్ మండల ప్రజా పరిషత్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారుల కు క్యాలెండర్ ను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో తాహ సిల్దార్ హరికృష్ణ ఎంపీడీవో సందీప్ కుమార్ మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి డివో శ్రీనివాస్ కుమార్ మాధురి తదితరులకు క్యాలెండర్ లు ఇవ్వటం జరిగింది.బ్రహ్మ కుమారిస్ స్వర్ణలత అక్కయ్యసత్యనారాయణ,కుడికాల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

చేనేత పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయెద్దు

నవతెలంగాణ-గుండాల



గత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేనేత మిత్ర,చేనేతకు చేయూత,చేనేత బీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టిందని, వాటి అమలులో నిర్లక్ష్యం చేయెద్దని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. గురువారం మోత్కూరు మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కానీ చేనేత మిత్ర పథకం (నూలు పై 40 శాతం సబ్సిడీ) అమలులో ప్రస్తుత ప్రభుత్వం, తాత్సారం చేయడంతో పెరిగిన నూలు,రంగుల ధరలతో చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుకు గురైతున్నారని వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. నూలు రంగుల ధరలు పెరిగి,నేసిన బట్టలు అమ్మకాలు లేక పూటగడవని పరిస్థితిలో జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులను ఆదుకోవలసిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు జీఎస్టీ పేరుతో పన్నులు వేసి చేనేత కార్మికులను ఆగం చేసిందని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూలు కొనుగోలు పై 40 శాతం సబ్సిడీ ప్రారంభించి,2023 ఆగస్ట్ వరకు అమలు చేసిందని దానిలో కొన్ని మార్పులు చేసి రెండు నెలలు నేరుగా కార్మికుల ఖాతాల్లో 2వేలు,అనుబంధ కార్మికులకు ఐదు వందల రూపాయల చొప్పున సబ్సిడీ డబ్బులు జమచేసిన ప్రభుత్వం ఎన్నికల కోడ్ పేరుతో నిలిపి వేసిందని తెలిపారు.సహకార సంఘాల ,సహకారేతర చేనేత కార్మికులకు నూలుపై ఇచ్చే సబ్సిడీ నిలిచి పోవడంతో,పెరిగిన నూలు, రంగుల ధరలతో చేనేత కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుత ప్రభుత్వం వెంటనే చేనేత మిత్ర పథకం ద్వారా నూలుపై 40 శాతం సబ్సిడీ కార్మికుల ఖాతాల్లో జమ అయ్యేవిదంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు గర్దాస్ నర్సింహ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంధుల అభివృద్ధి కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-భువనగిరి



అందుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రేయిలీ అని ఎస్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. గురువారం భువనగిరి అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్.పి.ఆర్.డి ఆధ్వర్యంలో బ్రెయిలీ 2005వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలన్నారు. సామూహిక ప్రాంతాల్లో బ్రేయిలీ లీపి అందుబాటులో ఉంచాలి. అన్ని రకాల అందత్వం కలిగిన వారికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారి చేయాలన్నారు. ప్రభుత్వ సమాచారం, జీవోలు, చట్టాలు బ్రెయిలీ లీపిలో ముద్రించి అందుబాటులోకి తేవాలన్నారు.అందత్వం కలిగిన వారికి పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అందత్వం కలిగిన వారిని అన్ని రంఘాలో సమాన అవకాశలు కల్పించి ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి, మహిళా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా నాయకులు అంజన్, శ్రీ నాగరాణి, రత్నం యాదగిరి పి జనార్ధన్, గోపి పాల్గొన్నారు. లూయిస్ బ్రెయిలీ జన్మదినం పురస్కరించుకొని స్త్రీ శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జన్మదిన వేడుకలను శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపరింటెండెంట్ శశికళ జిల్లా కమిటీ సభ్యులు బి నర్సింహులు , జిల్లా సంక్షేమ అధికారి జి.అన్నపూర్ణ మాట్లాడుతూ ఆరు ఉబెత్తు చుక్కలతో లిపిని రూపొందించాలని విద్యార్థులకు ఉపయోగపడే విషయాన్ని కనుగొన్నందుని లూయి బ్రెయిలీ కి సర్ బిరుదు ఇచ్చారన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



క్రీడలు ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసానికి ఉత్సాహంగా ఉంటుందని డాక్టర్ ఎంఎంఆర్ క్రీడా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కుమార్ సాహూ అన్నారు. మున్సిపాలిటీ తంగడపల్లిలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో రెండో రోజు జరుగుతున్న అంతర్ కళాశాల క్రీడా పోటీలలో భాగంగా డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ చౌటుప్పల్ క్రీడా మైదానంలో గురువారం జరిగిన రెండవ రోజు క్రికెట్ పోటీలో కాకతీయ డిగ్రీ కాలేజ్ నల్గొండ వర్సెస్ శ్రీ గాయత్రీ డిగ్రీ కాలేజ్ చౌటుప్పల్ తలపడ్డాయి.ఈ మ్యాచ్ లో కాకతీయ డిగ్రీ కాలేజ్ నల్గొండ 10 పరుగుల తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్లో అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి అంజి 26 పరుగులు కొట్టి,బౌలింగ్లో నాలుగు వికెట్లు తీసి వారి జట్టు గెలుపునకు కీలక పాత్ర పోషించాడు. తొలి రోజు జరిగిన క్రికెట్ మ్యాచ్లో ఎన్జీ కాలేజీ నల్గొండ వర్సెస్ మాతృశ్రీ డిగ్రీ కళాశాల చౌటుప్పల్ తలపడ్డాయి.చివరికి ఎన్జీ కాలేజ్ నల్గొండ గెలుపొందింది.ఈ కార్యక్రమంలో క్రీడా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కుమార్ సాహు టోర్నమెంట్ టెక్నికల్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్ ,ప్రసాద్ రావు విజయరాణి శ్రీ గాయత్రి కళాశాల కరస్పాండెంట్ బండారు సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

టాప్రా క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



టప్రా నూతన సంవత్సర,(2024) డైరీ , క్యాలెండర్లను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే గురువారం ఆవిష్కరించారు. క్యాలెండర్, డైరీలను కలెక్టరేట్ ఏవో జగన్మోహన్ ప్రసాద్ , ఏటీవో మోహన్ కుమార్ కి అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా డాక్టర్ లింగ అరుణ (సంఘం రాష్ట్ర సహాధ్యక్షురాలు)ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారు రమేష్ బాబు, బొమ్మకంటి బాలరాజు, జిల్లా కార్యవర్గం దాసరి అంజయ్య, పోలీ శంకర్ రెడ్డి, మాటూరి బాలేశ్వర్, బాల్ నరసయ్య, పోతుగంటి రాజయ్య, యాదగిరి, లక్ష్మీనారాయణ, బుగ్గయ్య , సుబ్రహ్మణ్య శర్మ, సత్యనారాయణలు పాల్గొన్నారు.

బాలరాజును పరామర్శించిన కుంభం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణం 35వ వార్డుకు చెందిన ఎంబీసీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త బాలరాజు తల్లి కొత్త యశోద (80) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈరోజు కొత్త బాలరాజు గారి స్వగృహం వద్దకు వెళ్లి బాలరాజును మరియు ఆయన అన్న కొత్త బాలకృష్ణ గార్లను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి గారు కొత్త యశోద గారి మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాటూరి అశోక్, బీడీఎఫ్ వ్యవస్థాపకులు మెరుగు మధు, కాంగ్రెస్ పార్టీ భువనగిరి అధ్యక్షులు కూర వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ఎలిగే నరేష్, మాదాసు గోవర్ధన్, పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం దిశగా

నవతెలంగాణ దినపత్రిక కథనాలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నవతెలంగాణ దినపత్రిక కథనాలు వస్తున్నాయని ఆలేరు ఎస్ ఐ, జి వెంకట శ్రీను అన్నారు. నవతెలంగాణ ఆలేరు క్యాలెండర్ ని గురువారం ఆలేరు పట్టణంలో స్టేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల ద్వారా సమాజంలో ప్రజలను మరింత చైతన్యం చేయాల్సిన అవసరం పత్రికలకు ఉందన్నారు. సోషల్ మీడియా, వాట్సప్ లలో సమాచారం షేర్ అవుతున్నప్పటికీ పత్రికల్లో వచ్చే కథనాలు నిర్దిష్టంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి, ఎస్ బి సత్యనారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టెలికం అడ్వయిజరీ బోర్డు మెంబర్ శంకర్‌కు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ టెలికం అడ్వయిజరీ బోర్డు మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో శంకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక పురుషోత్తం, నాయకులు వనం ధనుంజయ, బడుగు కృష్ణ, గోశిక భావనారుషి, గోశిక మురళి, బుడ్డ సురేశ్, దశరథ, నరహరి, హరికృష్ణ, మధు, ఊదరి రంగయ్య పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి నూతి రమేష్ అన్నారు. గురువారం మండ లంలోని నాగారం, పులిగిల్ల, నరసా యగూడెం, సుంకిశాల గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుంది. నాగారంలో ఎంపీపీ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అమలు పరచడానికి ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులు గ్రామాలలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తీగల కిష్టయ్య, జక్క వెంకట్ రెడ్డి, తుమ్మల దామోదర్, రాచకొండ బచ్చయ్య, ఎంపిటిసి లు బెలిదే సునీత నాగేశ్వర్ ,పల్లెర్ల భాగ్యమ్మ. రాజు, పసల జ్యోతి విజయ్, బండారు ఎల్లయ్య, మండల ప్రత్యేక అధికారి శేఖర్ రెడ్డి, ఎంపిడిఓ గీతా రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎపిఓ కేదారీశ్వర్,ఆర్ ఐ మనోహర్, కర్ణాకర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నాగారం రేణుక

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా నాగారం రేణుక ని నియమించి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి నియామక పత్రాన్ని, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం హనుమన్ వాడకు చెందిన కుక్కదూగ అనిల్ కుమార్ భార్య కుక్క దూగ భాగ్య లక్ష్మి(34) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల తో నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కదుగ సోమయ్య, బీస్కుంట్ల సత్యనారాయణ, కూర వెంకటేష్, కొత్త నరసింహస్వామి పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాకేంద్రంలోని ఏరియా హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని కోరుతూ సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ జిల్లా వైద్యాధికారి సూపరింటెండెంట్ చిన్న నాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. గర్భిణులకు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ క్యాంపులు పెట్టాలన్నారు. రోగులకు స్కానింగ్ సంబంధించినటువంటి అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. దానికి సూపరింటెండెంట్ స్పందించి రోగులకు అన్ని తానే చూసుకుంటా అన్నారు.

రామచంద్రారెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండలం బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిట్ట రామచంద్రారెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా గ్రామాల్లో ఊరేగింపుగా ర్యాలీ తీయడం జరిగింది. జిట్ట రామచంద్ర రెడ్డి స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సిగుల లింగం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతుల కొరకు కూలీల కొరకు ఎన్నో పోరాటాలు నిర్వహించిన వందలాది ఎకరాలు భూమి పంచిన చరిత్ర సిపిఐ పార్టీలకు ఉన్నదన్నారు. సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్ మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం రాజులేని పోరాటం నిర్వహిస్తున్నది. సిపిఐ పార్టీ జిట్ట రామచంద్ర రెడ్డి చేసిన సేవలు మరువలేది అన్నారు. ఏఐటిసి మండ కార్యదర్శి మూలపోశయ్య , బాబు పేట వెంకటయ్య, గుర్రం రాములు ,దేవి సత్తయ్య, ఒగ్గు కనకయ్య, దేవి రామచంద్ర, నర్సింగ్, లింగం, జమ్మని బాలయ్య, ఆదినారాయణ, గోని స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన అభిమానులు హైదరాబాద్ లో గుర్రం లక్ష్మారెడ్డి ని కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల పరిధిలోని టేకుల సోమరం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల సంస్థలో ఎంపీటీసీ నోముల మల్లేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,కందుల నరేష్,సిరికొండ జహంగీర్,కందుల శ్రీను,కందుల మహేష్,కడిరెని మురళి,దేశబోయిన బాల స్వామి,కందుల రాకేష్,జంగం శంకరయ్య,మహ్మద్ జాని,గాడిపల్లి యాదయ్య,అంబటి రఘు,నోముల శేఖర్,హరిబాబు,నోముల ప్రవీణ్,జువ్వగాని మహేష్,ప్రవీణ్,పాశం రాజేందర్ రెడ్డి,పంతంగి శ్రీను,బాలరాజు,జువ్వగాని రాజు,షానుర్,రవిశంకర్ సంపత్,కందుల మహేష్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని నర్సాయగూడెం కు చెందిన ఎడవెల్లి కావ్య అనారోగ్యానికి గురి కావడంతో వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 1 లక్ష రూపాయల ఎల్ ఓ సి చెక్కును స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, ఎంపిటిసి పసల జ్యోతి, తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ద్వారానే నిజమైన లబ్దిదారులు గుర్తింపు

● చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



ప్రజా పాలన ద్వారానే నిజమైన లబ్దిదారులు పేదలు గుర్తించడానికి అభయ హస్తం సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి గురువారం తూప్రాన్ పేటలో నిర్వహించిన ప్రజా పాలనలో పేర్కొన్నారు.చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట కైతాపురంలలో ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్ మందోల్లగూడెం, కుంట్లగూడెం తహసీల్దార్ హరికృష్ణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో నేడు ఆరు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా మూడు నెలల్లోపు పేద ప్రజలకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి సర్పంచులు చక్రం జంగయ్య గుడ్డేటి యాదయ్య మిర్యాల పారిజాత బూరుగు విజయలక్ష్మి కృష్ణారెడ్డి మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు నాయకులు గంగాదేవి సైదులు కొండే శ్రీశైలం ఏనుగు మాధవ రెడ్డి బక్కతట్ల లింగస్వామి యాదవ్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

టీఎస్‌యూటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను జెడ్పీ కార్యాలయ ఆవరణలో జెడ్పీ సీఈఓ సిహెచ్. కృష్ణా రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కలకోట రాజగోపాల్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, సిపిఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సోమ సత్తిరెడ్డి, జిల్లా ఆడిట్ సభ్యులు గుజ్జ బాలయ్య, మండల అధ్యక్షులు పులిపాటి మురళి, జిల్లా వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ పిల్లి గోపాలకృష్ణ, జిల్లా స్పోర్ట్స్ కమిటీ సభ్యులు గడ్డమీది వెంకటేశం, మండల కార్యదర్శులు వెంకర్ల శ్రీదేవి, ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని గోకారం, జాలుకాల్వ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చౌటుప్పల్ లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తుర్కపెల్లి మాధవి సురేందర్, మద్దెల సందీప్, దివీస్ ప్రతినిధులు జయంత్ కుమార్, వెంకట్ రాజు, సాయి కృష్ణ, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా విదేశాల్లో ఉద్యోగ నియామకాలకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని జిల్లా ఉపాధి కల్పనా అధికారి పి సాహితీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులకు శిక్షణ, భాషా నైపుణ్యాలు, విదేశీ ఉద్యోగ నియామకాలు అందించడానికి టామ్ కామ్ సంస్థ విదేశాల్లోని ప్రభుత్వ ప్రైవేటు ఆమోదిత ఏజెన్సీ లతో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. జపాన్ లో హాస్పిటాలిటీ రంగానికి అధిక డిమాండ్ ఉంది ఈ ఉద్యోగానికి నెలకు 1 నుండి 1.5 లక్షల వరకు వేతనము ఉంటుందన్నారు ఆకర్షణీయమైన జీతంతో పాటుగా సురక్షితమైన మరియు చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో (టామ్ కామ్) సహాయపడుతుంది. నమోదు చేసుకోవడానికి టామ్ కామ్ మేనేజర్, 9100798204,7893566493,9849639539 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.


కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమం

నవతెలంగాణ-బొమ్మలరామారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం మండలంలోని ఫక్కీర్ గూడెం,మేడిపల్లి, రామలింగపల్లి గ్రామాలలో కొనసాగింది.గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీలను గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజలను దరఖాస్తు చేసుకోవాలని అధికారుల సమక్షంలో దరఖాస్తులను తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి కుమార్ సర్పంచ్ మెడబోయిన గణేష్, సుర్వి గోవింద్ గౌడ్, యా%శీ%జాల కళ్, ఎంపీటీసీ బోయిని లత నరసింహ,ఏర్వ హేమంత్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సరిత,సూపర్నెంట్ జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ఉప సర్పంచ్ బొబ్బలి అంజిరెడ్డి,గ్రామ పెద్దలు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కట్కూర్ రామచంద్రారెడ్డి 42వ వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే కట్కూరి రామచంద్రారెడ్డి 42 వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరులో ఆపార్టీ ఆఫీసులో కొల్లూరు గ్రామ శాఖ సమావేశం అధ్యక్షులు తెడ్డు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రామన్నపేట నియోజకవర్గంలో మూడు టర్మ్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యల కోసం ఉద్యమాలు నడిపిన అమం [illegible]వీరుడు రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాదపాక కిష్టయ్య, సిపిఐ ఆలేరు టౌన్ నాయకులు గొట్టిపాముల శ్రీనివాస్, ధార ఉదయ, మాటూరి జానమ్మ పాల్గొన్నారు.

ప్రజా పాలనలో సమస్యల పరిష్కారాన్ని కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు , ఎంపీపీ గంధ మల్ల అశోక్, సర్పంచ్ రోడ్డ నవ్య శోభన్ బాబు అన్నారు. ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో గురువారం ప్రజా పాలన పురస్కరించుకొని గ్రామసభ నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి ని, ప్రజా పాలన అధికారి, కే అనురాధ హాజరై మాట్లాడారు. ప్రజా పాలన దరఖాస్తులు సర్పంచ్ వద్ద నవ్య స్వీకరించారు. ప్రజాపాలన ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీ ఓ సలీం, ఎంపిటిసి ఆరె ప్రశాంత్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఐలు ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

ఐలు ప్యాకెట్ క్యాలెండర్ ను భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారపు అంజయ్య గురువారం భువనగిరి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భువనగిరి బార్ అసోసి యేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఐలు ఆధ్వర్యంలో ప్రచురించిన ప్యాకెట్ క్యాలెండర్ ను న్యాయవాదులు వినియోగించుకోవాలన్నారు. న్యాయవాదుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూ అగ్రభాగాన ఉన్న సంస్థ ఐలు అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాదులో గురువారం ఆయన నివాసం వద్ద ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ ,డాక్టర్ కుడుదుల నగేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా పూల బొకే అందజేసి అభినందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నేతగా, శాసనసభ్యునిగా యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జనవరి 05. 2024 | www.navatelangana.com

ఉద్యమకారుల గుర్తింపులో పారదర్శకత పాటించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి రాజకీయ కోణం, అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకతను పాటించాలని బీఆర్ఎస్ నాయకుడు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం 250 గజాల స్థలాన్ని ఇవ్వాలనే ఉద్దేశ్యం మంచిదేనని కానీ 2009 నుండి 2014 వరకు కేసులు నమోదు అయిన వారినే కాకుండా తెలంగాణ రాష్ట్రం కోసం 2001 సంవత్సరం నుండి 2012 సంవత్సరం వరకు ఉద్యమంలో పాల్గొని కేసులు నమోదు కావడంతో పాటు జైలుకు వెళ్లిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే ఉద్యమ కేసులు నమోదై, జైలుకు వచ్చి ఈ మధ్య కాలంలో చనిపోయిన తెలంగాణ ఉద్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే పథకాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టీపీఆర్పీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



టీపీఆర్పీఏ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆలేరు ఇన్‌చార్జి సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎండి.ఖదీర్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు కార్యవర్గ సభ్యులు ఖదీర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి రాజయ్య, యాదగిరి., లక్ష్మీనారాయణ, బుగ్గయ్య సుబ్రహ్మణ్య శర్మ సత్తయ్య, ఆనందం, క్రిస్టఫర్, కార్యాలయ సిబ్బంది సర్వేస్,గురునాథ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం దరఖాస్తులు సరే..!

జనాల్లో ఉన్న ఈ సందేహాలకు జవాబేది..?

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

అభయహస్తం ఐదు గ్యారెంటీల దరఖాస్తు ఫారం ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నది. పూర్తి లోపభూయిష్టంగా ఉండగా, దరఖాస్తు దారులను తికమకపెడుతున్నది. అప్లికేషన్ నింపేటప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతుండగా, ఆయాచోట్ల ఉన్న అధికారులకు సైతం స్పష్టత లేకపోవడం అయోమయానికి గురిచేస్తున్నది. ఇక చేసేదేమీ లేక కొందరు నిరాశతో వెనుదిరుగుతుండగా, మరికొందరు తమకు తోచినంత వరకు ఫారం నింపి ఇచ్చేసి రావడం కనిపిస్తున్నది. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి ప్రతి సందేహంపై పూర్తి క్లారిటీ ఇవ్వాలని ప్రజానీకం కోరుతున్నది.

అభయహస్తం ఐదు గ్యారెంటీలకు ఒకే దరఖాస్తు నింపమనడమో.. లేక టెక్నికల్ సమస్యలపై అధ్యయనం చేసి విధివిధానాలు సిద్ధం చేయకపోవడమో తెలియదు కానీ.. పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకానికి సంబంధించి అన్నింటికీ ఒకే అర్జీ పత్రం తీసుకురాగా, అనేక సందేహాలు వస్తున్నాయి.

ఆయా అంశాల్లో స్పష్టత లేకపోవడంతో.. అక్కడున్న అధికారులను అడిగితే.. మీరైతే ఫారం నింపి ఇవ్వండి.. తర్వాత చూద్దాం అనే సమాధానం చెబుతున్నారు. మరో రెండు, మూడు నెలల్లో ట్రాన్స్‌ఫర్ అవుతాం.. ఈ అప్లికేషన్లను అడిగేవారెవరూ.. చూసేవారెవరూ అంటూ అధికారులే నిట్టూరుస్తుండడం గమనార్హం. ఈ విషయం బయటికి చెబితే ఇచ్చే పథకం ఎక్కడ ఆపుతారోనని జనం భయపడిపోతున్నారు. అనేక మంది చేసేదేమీలేక తమకు తోచినంత వరకు ఫారం నింపి ఇచ్చి పోతున్నారు.

జనాల మది తొలుస్తున్న ప్రశ్నలు....


మహాలక్ష్మి పథకం : 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ నెలకు రూ.2500 ఇస్తామనేది ఈ పథక ముఖ్య ఉద్దేశం. కానీ.. రేషన్‌కార్డు తప్పనిసరి చేయడంతో చాలా మంది కంగారు పడుతున్నారు. తెలంగాణలో ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చిన్నవయసులోనే ఆడపిల్లలకు పెండ్లిళ్లు చేస్తారు. పైండ్లె పోయిన ఆడపిల్లలు ఆధార్‌కార్డులో భర్త ఇంటి పేరు.. అడ్రస్‌లు మార్చుకున్నారు. ఇప్పుడు రేషన్ కార్డు ఉంటేనే ఇస్తామనడంతో తల్లి ఊరిలో దరఖాస్తు చేసేందుకు ఆధార్‌కార్డులో వివరాలు మార్చుకోవాలా.. లేదా.. అనే విషయంపై స్పష్టత లేదు. దీంతో కొందరు ఆధార్‌లో వివరాలు మార్చుకునేందుకు ఆధార్ అప్‌డేషన్ సెంటర్ల దగ్గర క్యూ కడుతున్నారు.

రూ.500కే గ్యాస్ సిలిండర్.....

ఈ పథకం అమలు తీరుపైనా అనేక సమస్యలు ఉన్నాయి. చాలా మంది ఉద్యోగం రీత్యా వేరే ప్రాంతాల్లో ఉంటున్నారు. రేషన్‌కార్డు మాత్రం సొంత ఊరిలో ఉంది. గ్యాస్ కనెక్షన్ మరో ఊరిలో ఉంది. సంవత్సరానికి ఎన్ని సిలిండర్లు వాడుతారనే కాలమ్ ఇచ్చారు. అందులో వివరాలు నమోదు చేస్తే ఏమైనా కటాఫ్ పెడతారా అన్న సందేహం వస్తున్నది.

రైతు భరోసా పథకం....

ఈ పథకం అప్లికేషన్ కూడా తలనొప్పులు తెచ్చిపెడుతున్నది. ఇంటి యజమాని(భర్త) పేరుతో దరఖాస్తు చేస్తే, ఇంట్లో మిగిలిన వారి (భార్య, పిల్లలు) పేరు మీద ఉన్న భూమి సర్వే నెంబర్లు ఎలా ఇవ్వాలి. భువనగిరి యాదాద్రి జిల్లా కేంద్రంలో



ఉంటున్న వ్యక్తికి ఆధార్‌కార్డు, రేషన్ కార్డు నల్లగొండ జిల్లాలో ఉన్నాయి. కానీ వ్యవసాయ భూమి మాత్రం యాదాద్రి జిల్లాలో ఉంది. ఇప్పుడు ఆ జిల్లాలో ఉన్న భూమి సర్వే నెంబర్లు వేస్తే..ఈ అధికారులకు అది ఎలా తెలుస్తది.

కౌలు తీసుకున్న రైతులు కూడా దరఖాస్తు చేస్తారు సరే.. కానీ రైతు నుంచి కౌలు అగ్రిమెంట్ లేకపోతే దరఖాస్తులో చెప్పాలా.. వద్దా.. ఒక ఐదెకరాలు ఉన్న రైతు మరో ఐదెకరాలు వేరే వారి దగ్గర తీసుకొని సాగు చేస్తున్నాడు. అప్పుడు రెండూ కలిపితే 10 ఎకరాలు అవుతాయి. ఆ వివరాలు చెప్తే 10 ఎకరాలు ఉన్నాయని మొత్తానికే ఇయ్యకుంటే ఎట్లా సాగు చేస్తున్న భూమి వివరాలు.. సర్వే నంబర్, విస్తీర్ణంతో పాటు చెప్పమని దరఖాస్తులో అడిగారు. కానీ చిన్న డ్యాష్ ఇచ్చి వదిలేశారు. అందులో రాయడానికే సరిపోవడం లేదని కొందరు చెబుతున్నారు. వీటన్నింటికీ సమాధానాలు కావాలని రైతులు అడుగుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్లు

ఇల్లులేని వారికి ఆర్థిక సాయం అనే కాలమ్ పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా వరకు రెండు, మూడు ఫ్యామిలీలు కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నాయి. తల్లీదండ్రి, వారి కొడుకులు అంతా కలిసే ఉంటున్నారు. వీరందరి అడ్రస్ ఒకటే.. ఇందులో మిగిలిన వారికి సొంత ఇళ్ల కావాలంటే దరఖాస్తు చేశాక ఆధార్ కార్డు, రేషన్ కార్డు అడ్రస్ చూసి తిరస్కరిస్తారా.. లేక కొత్త ఇండ్లు కట్టుకోడానికి డబ్బులు ఇస్తారా ..ఇంటి స్థలం లేకపోతే డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తారా, అసలే ఇవ్వరా.. అట్లాంటప్పుడు నిజమైన పేదలకు ఈ పథకం ఎలా న్యాయం చేస్తది. ఇక తెలంగాణ ఉద్యమం చేసి జైళ్లకు పోయినోళ్లు మాత్రమే ఉద్యమకారులా.. మిగిలిన వారు కాదా.. ఎఫ్ఐఆర్ అయినోళ్లకే ఇండ్లు ఇచ్చినప్పుడు శాంతియుతంగా ఉద్యమం చేసినోళ్లకు అన్యాయం చేసినట్లు కాదా.. అన్న ప్రశ్న తలెత్తుతుంది..?

గృహజ్యోతి పథకం....

200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇచ్చే పథకం ఇది. కానీ దీనికి అప్లయ్ చేయడంలోనూ అనేక సందేహాలు ఉన్నాయి. సొంత ఊరిలో కాకుండా సిటీలో, టౌన్‌లలో పనులు చేసుకొని బతికేటోళ్లు చాలా వరకు అద్దె ఇండ్లలో ఉంటున్నారు. అలాంటి వారికి అద్దె ఇంటి కరెంట్ బిల్లుకు ఉచిత విద్యుత్‌ను వర్తింప చేస్తారా.. లేదా.. ఆధార్ కార్డు అడ్రస్‌లో ఉన్న ఇంటికే ఉచిత కరెంట్ ఇస్తారా.. ఇక సొంత ఊరిలో కాకుండా టౌన్‌లలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న వారికి ఉంటున్న దగ్గర ఉచిత కరెంట్ ఇస్తారా.. ఇవ్వరా అసలు ఇలా రెండు మీటర్లు ఉన్న వారు ఈ పథకానికి దరఖాస్తు చేయాలా.. వద్దా..

రేషన్ కార్డు లేకుంటే....

ఇక అన్నింటికంటే ముఖ్యమైన సమస్య రేషన్ కార్డు లేనోళ్ళు.. వీళ్లు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉంది. దరఖాస్తు ఫారంలో చివరకు జత చేయాల్సిన ప్రతుల కాలమ్‌లో.. ఆధార్‌కార్డు జిరాక్స్, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ అని చూపిస్తుంది. అంటే రేషన్ కార్డు లేనోళ్లు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు అన్నట్లే కదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో అధికారులు సైతం స్పష్టత ఇవ్వలేకపోతున్నారు. దీంతో ప్రజా పాలన కౌంటర్లకు వెళ్లిన చాలా మంది దరఖాస్తు చేయకుండానే వెనుతిరుగుతున్నారు. రేషన్ కార్డుల విషయంలో ఊరికో ముచ్చట, అధికారికో మాట చెబుతుండడంతో హైరానా పడిపోతున్నారు. కొత్త రేషన్ కార్డులు లేక పాత రేషన్ కార్డుల్లో ఉన్న ప్రకారం ఆధార్ కార్డుల్లో పేర్లు, వివరాలు మార్చుకునేందుకు ఆధార్ సెంటర్లకు పోటెత్తుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వ పెద్దలు స్పందించి దరఖాస్తు విషయంలో వచ్చే ప్రతి సందేహానికి క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నారు.

సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేద్దాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి



అట్టడుగు, బడుగు బలహీన వర్గాల వారికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అందరం కృషి చేద్దామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి మున్సిపాలిటీలోని 9 వ వార్డు ఎల్బి నగర్‌లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి ప్రజాపాలన ఐదు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను చేరవేసే కార్యక్రమం గొప్పదన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళల ఇంటి ఖర్చుల కోసం 2500 రూపాయల ఆర్థిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఏటా రైతు భరోసా క్రింద 15 వేలు, భూమి లేని నిరుపేదల రైతు కూలీలకు 12 వేలు, చేయూత కింద 4 వేల రూపాయల పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్నదని, విద్యా వికాసం పథకం క్రింద విద్యార్థులకు త్వరలో అమలుజరుపుతున్నట్లు తెలిపారు. 6 వ తేదీ తర్వాత కూడా తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరిస్తారని, ఎలాంటి భయాలు అవసరం లేదని తెలిపారు. భువనగిరి నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి అభయ హస్తం క్రింద ఐదు గ్యారెంటీ పథకాలను దరఖాస్తులలో నింపే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ఎనబోయిన ఆంజనేయులు, ఆర్డీవో అమరేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, 9 వ వార్డు కౌన్సిలర్ సుమ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లి గోదామును పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల ఎస్ డబ్ల్యూ సి గోదామును యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. గోదామును సందర్శించి ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి త్వరగా అన్లోడ్ చేయాలని, సిఎంఆర్ లక్ష్యాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎఫ్ సి ఐ అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ కు సూచించారు. హమాలీలను పెంచుకొని త్వరగా అన్లోడ్ అయ్యేలా చూడాలని ఎస్ డబ్ల్యూ సి మేనేజర్ యాదయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకూ న్యాయం

- మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.గురువారం స్థానిక 27వ వార్డులోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ప్రజాభిమానం చురగొన్న పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోనే జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోప్పుల వేణరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు శెనగని రాంబాబు గౌడ్,కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ వెంకటేశ్వర్లు, కెక్కిరిని శ్రీను, సైదులు మేస్త్రి, ఎలుగూరి రవి, జేరిపోతుల నగేష్, గుండగాని నరేందర్ బూర సందీప్, చోటు, మని, శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం



- ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-కట్టంగూర్

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని కలిమెర, కురుమర్తి గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య ఎంపీడీవో పోరెల్ల సునీత, మండల నోడల్ అధికారి విజయేందర్ రెడ్డి,ఎంపీఓ అత్తర్ ఫర్వేజ్, ఏపీవో రామ్మోహన్, ఎపిఎం వినోద,ఎంపీటీసీలు మాద యాదగిరి, బీరెల్లి రాజ్యలక్ష్మి నాయకులు సుంకరబోయిన నర్సింహ్మా, పెద్దిచుక్కయ్య,దారభిక్షం, బూరుగు శ్రీను, సర్పంచులు గుర్రం సైదులు, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో ఆర్డీఓ తనిఖీ



నవతెలంగాణ- కోదాడరూరల్

పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అంగన్వాడి కేంద్రం 3 ను ఆర్డీవో సూర్యనారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థుల నమోదు రిజిస్టర్ ను, పౌష్టికాహారం పంపిణీ పరిశీలించి మాట్లాడారు. అంగన్వాడి కార్యకర్తలు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పౌష్టికాహార పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరిగిన శాఖపరమైన చర్యలు తప్ప వన్నారు. అనంతరం బాలర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వారి వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అవార్డు గ్రహీత కు సన్మానం

నవతెలంగాణ -హుజూర్‌నగర్

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మరియు రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ చేతన మీదుగా అవార్డుఅందుకున్న లింగగిరి జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయురాలు ఇందిరాలజ్యోతిని గురువారం ఘనంగా సన్మానించారు ఉమ్మడి నల్లగొండ జిల్లా సుబ్బరామిరెడ్డి కళా సమితిఅధ్యక్షుడు సుతారి శ్రీనివాస్ సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పత్తిపాటి శ్రీనివాసరావు ఉదారి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



పేషంట్లకు మెరుగైన వైద్య సేవాలందాలి

- పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- కేంద్రాలలో మందుల కొరత లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్



ప్రభుత్వ వైద్య శాలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ వైద్యాధికారును ఆదేశించారు.గురువారం స్థానిక 12 వార్డు అంబేద్కర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని, ఓ.పి వివరాలను తెలుసుకున్నారు. అన్ని వైద్య కేంద్రాలలో మందుల కొరత ఉండొద్దని సూచించారు. ఓ.పి ఎక్కువగా పెరగాలని సూచించారు. కేంద్రం లోని పేషంట్లు సంగీత, హంజ లతో కలెక్టర్ వారి అరోగ్య సమస్య లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ కోసం వేచి ఉన్నామని వారు తెలిపారు. పట్టణ వైద్య శాలలో పాము కాటు, కుక్కకాటు మందులు అందుబాటులో ఉంచాలని సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసిస్టును మందుల వివరాలను ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా లేదా కలెక్టర్ ని ఇష్టంగా పరిశీలించారు. స్టాక్ వివరాలను కంప్యూటర్లో పరిశీలించారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని వైద్యులు వైద్య శాలలో ఉంటూ వైద్య సేవలందించాలని, డాక్టర్స్ కోసం పేషంట్స్ ఎదురు చూసేలా ఉండరాదని సూచించారు. ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది తప్పకుండా డ్రెస్ కోడ్ తో ఉండాలని సూచించారు.ఈ పర్యటనలో డా. రమ్య, ఫార్మసిస్ట్ సంధ్య, ఏ ఎన్ ఎం లు కృష్ణ ప్రియ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం

నవతెలంగాణ- బీబీనగర్

సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, సృజనాత్మకత, పట చిత్రీకరణ నైపుణ్యం మొదలగు విషయాలను విద్యార్థులు పెంపొందించుకోవచ్చని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్నటువంటి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జెన్యూ ఫౌండేషన్ వారు జన్య సైంటిఫిక్ రంగోలి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్రిస్టల్ ఆధ్వర్యంలో సమకూర్చిన బోధన మరియు అభ్యాసన పరికరముల ద్వారా తరగతి గదిలో కృత్యముల ద్వారా నేర్చుకున్నటువంటి సైన్స్, గణితము అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు పటాలోని భాగాలను గుర్తించడం,వాటి నిర్మాణం గురించి ఎక్కువ కాలం గుర్తుంచుకోగలరు, అలాగే ఈ ప్రదర్శన చేయడం వల్ల వారిలో సృజనాత్మకత, పట చిత్రీకరణ, నైపుణ్యం, గుర్తించిన విషయాలను జ్ఞాపిక ఉంచుకోవడం మొదలగు విషయాలను విద్యార్థుల సులభంగా అవగాహన చేసుకోగలరని తద్వారా పఠణ సామర్థ్యం వారిలో పెరుగుతుందని అన్నారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చేసిన జన్య ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, యాదయ్య లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజా పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికి ఆరు గ్యారంటీ పథకాలు అందించడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డులోని కళాశ్రీ ఫంక్షన్‌హాల్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరూ వచ్చి సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు సందగల్ల విజయసతీశ్‌గౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, పోలోజు శ్రీధర్‌బాబు, బండమీది మల్లేశ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

6న ముసాయిదా ఓటర జాబితా ప్రచురణ

- కలెక్టర్ హనుమంతు కె జెండగే


నవతెలంగాణ-భువనగిరిరూరల్



స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 ప్రకారం ఈనెల 6 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే తెలిపారు. గురువారం ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 అంశాలపై చర్చించారు. కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 ప్రకారం ఈ నెల 1 వరకు అర్హత తేదీగా నిర్ణయిస్తూ షెడ్యూలు విడుదల చేసిందని తెలిపారు. దాని ప్రకారం పోలింగ్ బూతుల హేతుబద్ధీకరణ, ఓటర్ల జాబితాలో ఉన్న వ్యత్యాసాలను గత డిసెంబర్ 20 నుండి ఈ నెల 5 వరకు చేపట్టినట్లు తెలిపారు.ఈనెల 6 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, వాటిలో చేర్పులు, తొలగింపుల కోసం ఈనెల 6 నుండి ఈ నెల 22 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, వచ్చే ఫిబ్రవరి 2 వరకు దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 6 వరకు డేటా బేస్ అప్డేట్ చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 8 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. చేర్పులు, తొలగింపుల కోసం దరఖాస్తులు అన్ని పోలింగ్ కేంద్రాలలో, తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలలో అందచేయవచ్చునని, ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ https://voters.eci.gov.in, Voter helpline app లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల వారు బుత్ స్థాయి అధికారికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ . భాస్కరరావు, భువనగిరి ఆర్డీఓ అమరేందర్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బట్టు రామచంద్రయ్య, సిపిఎం పార్టీ ప్రతినిధి బట్టుపల్లి అనూరాధ, కలెక్టరేటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని ప్రాథమిక పాఠశాల జైనపల్లి, రంగాపురం, మండల కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి కే నారాయణ రెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.. గురువారం ఆయా పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని సమగ్రంగా ఉపాధ్యాయులు నిర్వహించక పోవడంతో పాటు తొలిమెట్టు కోరకు అందించిన అభ్యసన కరదీపికలను విద్యార్థులచే పూర్తి చేయించకుండ నిర్లక్ష్యం వహించిన బి.పద్మశ్రీ, బి.గ్రాస్ పాలినలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మాజీ మంత్రిని కలిసిన యాదవసంఘం నాయకులులి నవతెలంగాణ యాదగిరి గుట్ట మాజీ మంత్రి వర్యులు సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ను అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సుక్కల సత్యం యాదవ్ ఆధ్వర్యం లో నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ సభ యాదాద్రి జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ అఖిల భారత యాదవ సభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ ఓయూ జెఏసి నాయకులు నక్క శ్రీశైలం యాదవ్ శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జనవరి 05. 2024 | www.navatelangana.com

5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో విద్యా సంవత్సరం 2024 - 25, ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల డాన్ బోస్కో అకాడమీ ప్రిన్సిపల్ ఆకుల బిక్షమయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశాలకు జనవరి 6వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. 2023 - 24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు బోనోఫైడ్ లేదా స్టడీ కండక్ట్ సర్టిఫికెట్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఏర్పాటైన ఆధార్ కేంద్రం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈనెల 3న తన ఆధార్ నవీకరణ కోసం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం లోని ఆధార్ కేంద్రం దగ్గరకు వెళ్లిన విషయం విదితమే. అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి జిల్లా ఆధార్ కేంద్రం ఆఫీసర్ కి ఫోన్ చేసి ఇక్కడ ఒక్క స్పెషల్ గా ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయమని కోరారు. వారి కోరిక మేరకు గురువారం మరో ఆధార్ కేంద్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే నిర్ణయంతో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.



ఎంపీపీ జ్యోతి పై అవిశ్వాసం పెడుతూ ఆర్డీఓకు వినతి

ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందన్న ఆరోపణ

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కన్నెబోయిన జ్యోతి పై అవిశ్వాసం ప్రకటిస్తూ పదిమంది ఎంపీటీసీలు గురువారం చౌటుప్పల్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీల యొక్క అభిప్రాయాలను పరిగణలోనికి తీసు కోకుండా ఇష్టానుసారంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, మండల పరిషత్ తీర్మానాలకు వ్యతిరేకంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. అభివృద్ధి పనులు చేయకుండా వ్యవహరిస్తున్నారని, అందువలన పదిమంది ఎంపీటీసీలం రామన్నపేట మండల కేంద్రంలో సమావేశమై ఆమెపై అవిశ్వాసం ప్రకటిస్తూ మద్దతు ఉపసంహరించుకుంటున్నామని తెలిపారు. తక్షణమే ఆమెను మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి నుండి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. అవిశ్వాసం ప్రకటించిన ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పూస బాలమణి, బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ, హర్షిని తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూజిల్లా అధ్యక్షుడు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి

నవతెలంగాణ భువనగిరి భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో సి ఐ టియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పవన్ నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. దేశంలో రాష్ట్రంలో లక్షల మంది భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తూ ప్రైవేట్ రంగంలో ప్రభుత్వ ప్రైవేటు రంగంలో అనేక భవనాలు రోడ్లు నిర్మాణం చేయడంలో పనిచేస్తున్నారన్నారు. అనేక మంది కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసిన వారికి వెల్ఫేర్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. నిర్మాణ కార్మికులకు అడ్డాలు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని రోజువారీగా పని దొరకపోవడం లేదన్నారు . నిత్యవసర వస్తువులు ధరలు పెరగడం వల్ల జీవితాలు ఇబ్బందులు జరుగుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాదు సోములు వెంకటేశం ఆయిల్ రామకృష్ణ వెంకటేశం లక్ష్మి పాల్గొన్నారు.



ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోయే ఐదు గ్యారంటీల కోసం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం నాంపల్లి మండలంలోని పసునూరు, వడ్డేపల్లి, గానుగుపల్లి, నామ నాయక్ తండ గ్రామాలలో ప్రజల నుండి 2130 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి,అయా గ్రామాల సర్పంచులు పోగుల దివ్య గోవర్ధన్ రెడ్డి, బుషిపాక లీల ప్రియ నాగేష్, కారింగు అహలియామ్మ నరసింహ, రమావత్ సుగుణ శంకర్ నాయక్, తహసిల్దార్ జి దేవా సింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె శేషు కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఇస్సాక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, పంచాయతీ రాజ్ ఏ ఈ సతీష్ రెడ్డి, ఏ పీ ఓ ఇర్మియ, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా.. అక్రమ వెంచర్లు

- ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు చేసి ప్లాట్ల విక్రయం
- ప్లాట్ల కు మట్టి తోలుతున్న టిప్పర్లను స్వాధీనం
- చేసుకున్న రెవిన్యూ, పోలీస్ అధికారులు

నవ తెలంగాణ- ఆత్మకూర్ ఎస్



ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు చేస్తూ అధికారులకు తెలియకుండానే విక్రయిస్తున్నారు. అవెంచర్లకు భారీగా ఇష్టానుసారంగా టిప్పర్లతో మట్టిని తరలిస్తుండగా రోడ్లు పాడవుతున్నాయని కందగట్ల గ్రామానికి చెందన స్థానికులు అడ్డుకున్నారు. స్థానిక ఫిర్యాదు మేరకు గురువారం తహసిల్దార్ కృష్ణయ్య ఎస్ఐ వెంకటరెడ్డి టిప్పర్లను స్వాధీనపరుచుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా భారీ లోడులతో గ్రామం నుండి తరలిస్తుండగా రోడ్లు పాడవుతున్నాయని వెంచర్లకు అనుమతులు లేవంటూ టిప్పర్లను పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు తహసిల్దార్ కృష్ణయ్య ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పాతర్లపాడు స్టేజి వద్ద సుమారు 30 ఎకరాలతో భారీగా వెంచర్ చేసి భూమిని కన్వెన్షన్ చేయకుండానే విక్రయిస్తున్నట్లు స్థానికులు ఆరోపించారు. ఈ వెంచర్ చేసేందుకు స్థానిక రాజకీయ నాయకుల అండతో ఇష్టానుసారంగా ప్లాట్లు విక్రయిస్తున్నట్లు విమర్శలు వచ్చాయి. ఖమ్మం చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి స్థానిక నాయకుల అండతో ఈ వెంచర్ని చేస్తున్నారని కనీసం గ్రామపంచాయతీ కూడా ఎలాంటి సమాచారం లేకపోవడం విశేషం.

తహసీల్దార్ వివరణ : అనుమతులు లేకుండా వెంచర్ చేయడమే కాకుండా భారీ వాహనాలతో మట్టిని తరలిస్తూ రోడ్లను పాడు చేస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు స్వాధీనం చేసుకున్నామని, తదుపరి చర్యలు నిమిత్తం జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తహశీల్దారు కృష్ణయ్య తెలిపారు.

ఎస్సై వివరణ : మండలంలోని కందగట్ల నుండి పాతర్లపాడు క్రాస్ రోడ్ వద్ద చేస్తున్న విచారకు భారీ లోడ్ తో టిప్పర్లు మట్టిని తరలించడం వల్ల గ్రామంలో ఉన్న సిసి రోడ్లు బిటి రోడ్లు పాడవుతున్నాయని స్థానికులు ఆరోపించగా టిప్పర్లు స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు..

డబ్బు, మద్యం పంపిణీ పై ప్రాథమిక నివేదిక సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన ఖర్చు, డబ్బు మద్యం ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతకు సంబంధించిన సమాచారం ఆధారంగా ప్రాథమిక నివేదిక సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యయ సున్నితమైన నియోజకవర్గాలు, ప్రాంతాలను గుర్తించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్, ఐటి, జీఎస్టీ, బ్యాంకులకు చెందిన నిర్దేశిత అధికారులు సభ్యులుగా ఉండి గత అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల సమయంలో ఖర్చు చేసిన డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతలు సమాచారం ఆధారంగా ప్రాథమిక నివేదిక ఏర్పాటు చేయాలన్నారు.ఎఈ కమిటీ సమావేశంలో డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, నల్లగొండ జిల్లా ఇంచార్జి కలెక్టర్, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ హేమంత్ కేశవ్ పాటిల్, జనగాం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, జనగాం అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పర్మర్ పింకేశ్ కుమార్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ జి.వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ అమరేందర్, సెంట్రల్ జీఎస్టి సూపరింటెండెంట్ అభిలాష బిస్త్, సెంట్రల్ జి ఎస్ టి ఇన్స్పెక్టర్ అరుణ్కుమార్, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ ప్రకాశ్ శర్మ, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి రామకృష్ణ, ఎసిటిఓ వెంకటేశం, తహశీలుదార్లు, కలెక్టరేటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారిపాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే సామేల్

నవతెలంగాణ-మద్దిరాల



ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో రెండు గ్యారంటీలు అమలు అయ్యాయని అదే విధంగా మిగతా నాలుగు గ్యారంటీలు అమలు కోసం కాంగ్రెస్ కసరస్తు కొనసాగిస్తుందని కాంగ్రెస్ మాట ఇస్తే మాట తప్పని పార్టీ అని గతంలో కాంగ్రెస్ పార్టీ హయంలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరంలో దోచుకున్నారు దాచుకున్నారు తప్ప అభివృద్ధి జరగలేదని ఉద్యమకారుడును మరిచారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమానం న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడం యంపిటిసి ముక్కాల అవిలమల్లు యాదవ్, డి ఆర్ డి ఎ పి డి కిరణ్ కుమార్ స్పెషల్ నోడల్ అధికారి శ్రీధర్ బాబు తాసిల్దార్ అమీన్ సింగ్ ఎంపీడీవో సరోజ గ్రామ సర్పంచ్ గుండ్ల కొమరయ్య వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

నవతెలంగాణ- ఆలేరు టౌన్

యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలేరు పట్టణం రెడ్డిగూడెంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, మోటకొండూరు మండలం మాటూరు గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు దడిగె శంకరయ్య కుమార్తె కావ్య(22) వివాహం ఆలేరు పట్టణం రెడ్డిగూడెం చెందిన మచ్చ శ్రీనివాస్ తో నాలుగు నెలల క్రితం జరిగింది. వివాహ సమ యంలో మచ్చ శ్రీనివాస్కు రూ. 2లక్షలు, 15 తులాల బంగారం కానుకగా ఇవ్వాలని, 5 తులాల బంగారం, 1 ఎకరం వ్యవసాయ భూమిని అదనంగా కట్నంగా ఇవ్వాలని మచ్చ శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యులు మచ్చ సాయి మల్లయ్య, మచ్చ రాజు, మచ్చ సిద్దమ్మ, మచ్చ అశ్విని డిమాండ్ చేశారు. కొంచెం సమయం ఇవ్వాలని కోరాగా, ఐదు నెలల తర్వాత నవంబర్లో మాచా కావ్య 100 డైల్ కంప్లైంట్కి ఫోన్ చేసి తన భర్త, కుటుంబ సభ్యులు తనను వేధించడం మొదలుపెట్టారని చెప్పింది. అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని, దీపావళి పండుగ రోజున తన అల్లుడు మచ్చ శ్రీనివాస్కి 50,000 ముట్ట చెప్పినట్లు ఫిర్యాదారుడు తెలిపాడు. ఈ నెల 2 తేదీ దాదాపు 07:30 గంటలకు అతని అల్లుడు ఇంటికి అర్జంట్గా రావాలని ఫోన్ చేసి చెప్పాడని, ఇంటికి వెళ్ళగా , మి కుమార్తె ఫోనుకు తెలియని వ్యక్తి కాల్ చేసి మెసేజ్లు వచ్చాయని, అనుమానించాడని తెలియ జేశాడు. మచ్చ శ్రీనివాస్ను నా కుమార్తెను నా ఇంటికి పంపమని అడిగినా పంపలేదని మరుసటి రోజు ఈ నెల3 తేదీ ఉదయం, మధ్యాహ్నం గంటల సమయంలో ఆమె తన తండ్రికి ఫోన్ చేసి, "తన భర్త బంగారం , 1గుంటల వ్యవసాయ భూమి కోసం అదనపు కట్నం కోసం శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని రోధిస్తూ ఫోన్ చేసి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

నవతెలంగాణ-దామరచర్ల

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని నర్సాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలనలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అమలులో పైరవీలకు అవకాశం లేకుండా నిజమైన పేదలకు మాత్రమే లబ్ది జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి ఆదర్శం

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్ పల్లి

సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి ఆదర్శమని టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని నార్కట్ పల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులకు జ్ఞాపికలు శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే నీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నర్రాశేఖర్ రెడ్డి, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ మండల అధ్యక్షులు ఎస్ భాను ప్రకాష్, మండల కార్యదర్శి కే వెంకన్న, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఏ నీరజ, జిహెచ్ఎం దేవపాల, యుటిఎఫ్ మండల కోశాధికారి నర్రారవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పెద్దగాని రాములు సేవలు మరువలేనివి'

నవతెలంగాణ-చండూరు



పెద్దగాని రాములు ప్రజలకు చేసిన సేవలు మరవలేనివని సీపీఐ(ఎం) గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. గురువారం గట్టుపల మండల కేంద్రంలో పెద్దగాని రాములు ఐదో వర్ధంతిని ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం గీత కార్మికుల సమస్యల కోసం ప్రజా పోరాటాలలో రాములు ముందుండేవారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులుబొట్టు శివకుమార్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్, గట్టుపల్ టౌన్ కార్యదర్శిఖమ్మం రాములు, కర్నాటి తుకారం, కుక్కనూరు నగేష్, పసుపుల చెన్నయ్య, దుబ్బాక శంకరయ్య, వల్లూరి శ్రీశైలం, బొబ్బిలి చంద్రయ్య, కిన్నర బిక్షమయ్య, దుబ్బాక రాములు, కర్నాటి యాదయ్య, కురుమతి అబ్బయ్య, ఆయన కుమారుడుపెద్దగాని నరసింహ పాల్గొన్నారు.

ఇష్టంగా చదువుకోవాలి

- కలెక్టర్ వెంకట్రావ్

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



చదువును ఇష్టంగా చదవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. గురువారం సూర్యాపేట తిలక్ నగర్ లోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల ఆదర్శతాన్ని టీచర్ చంద్రశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు హై స్కూల్ నందు గల టెన్త్ క్లాసులో జరుగుతున్న మాథ్స్ క్లాసును కలెక్టర్ సందర్శించారు పదవ తరగతిలో చదువుతున్న బాలిక తేజస్విని కరణీయ సంఖ్యలు అకరణీయ సంఖ్యలు గురించి కలెక్టర్ అడగక బోర్డుపై సంఖ్యలను రాసి చూపించిన తేజస్వినేని కలెక్టర్ అభినందించారు నాచురల్ నెంబర్స్ గురించి సాయి గణేష్ ని అడగగా సాయి గణేష్ నేచురల్ నెంబర్ గురించి కలెక్టరు తెలిపారు.అకరణీయ సంఖ్యల గురించి జిల్లా కలెక్టర్ స్వయంగా బోర్డుపై రాసి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు చదువుని శ్రద్ధతో ఇష్టంగా చదవాలని సబ్జెక్టుల పట్ల ఎలాంటి అనుమానాలు ఉన్న ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని క్లాస్ రూమ్ లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాన్ని శ్రద్ధగా వినాలని టెన్త్ క్లాస్ పిల్లలందరూ బాగా చదివి జిల్లాకి స్కూలుకి మంచి పేరు తేవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మాథ్స్ టీచర్ చంద్రశేఖర్ రెడ్డి హెడ్ మాస్టర్ వెంకయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన

- మేరావత్ మునినాయక్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆరు గ్యారంటీల అమలును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ద్వారా నిర్వహిస్తుందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని నాయకుని తండాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేరావత్ కొండ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ బిచ్యాలు నాయక్,మేరావత్ నాగేందర్ నాయక్,అధికారులు జానకి రాములు, నరేందర్, జ్యోతి, సత్యనారాయణ, కనకతార, బ్రహ్మచారి, ముని,హరిచంద్ర,విజయ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ప్రతి ఒక్కరూ ప్రభుత్వ 6 గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అన్నారు. గురువారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ ఎం పి ఓ వీరారెడ్డి గారు, పంచాయతీ కార్యదర్శి లావణ్య ,వార్డు నెంబర్స్ బడేటి నాగరాజు, దారా చింటూ, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊగిడి అంజయ్య యాదవ్, జంగిలి లింగయ్య యాదవ్, వీరేపల్లి రామకృష్ణారావు, దామ శ్రీనివాస్, నేరెళ్ల లక్ష్మీనారాయణ నిడిగొండ నాగరాజు, నేరెళ్ల సంజయ్ ,వినోద్, కుమార్ , వినోద్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్ఓలో శ్రీచైతన్య విజయకేతనం

నవతెలంగాణ-నల్గొండ టౌన్

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు సిద్ధార్థ నగర్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఐఎన్టిఎస్ఓ 2023-24 సంవత్సరంలో 90 ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. వివిధ భాగాలలో ఈ టిఎస్ఓ-26, జిటిఎస్ఓ-19, ఎంటిఎస్ఓ -20, ఎస్టిఎస్ఓ -13, ఏటిఎస్ఓ-12, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ శ్రీధర్‌బాబు అభినందించి మాట్లాడుతూ తాము అనుసరిస్తున్న కరికులమ్ ద్వారానే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విద్య, డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజాత, పాఠశాల ప్రిన్సిపాల్ శోభన్ బాబు, లెనిన్, హై స్కూల్ కోఆర్డినేటర్ సంజన్ రాథోడ్, ప్రైమరీ స్కూల్ ఇన్చార్జ్ స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య !



నవతెలంగాణ-శాలిగౌరారం

తల్లి మందలించిదని ఓ యువకుడు మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శాలిగౌరారం మండల పరిధిలోని పెరక కొండారం గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాచర్ల అండాలుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో చిన్న కుమారుడు మాచర్ల శ్రీకాంత్(27). ఇతను కొండారం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి పెళ్లి కాలేదు. మద్యానికి అలవాటు పడి రోజూ మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో అతని తల్లి ఇలాతాగడం ఏంటని ప్రశ్నించింది. ఈ క్రమంలోనే శ్రీకాంత్ ఒగోడు బాటకు ఉన్న కొండారం గ్రామపంచాయతీ మోటారు పెట్టడానికి వెళ్ళినాడు. బుధవారం సాయంత్రం 5:30 సమయంలో అక్కడే కిందపడి నోట్లోనుంచి నురగ వస్తుండడాన్ని అటుగా వెళ్తున్న దేవరకొండ రాంబాబు చూసి అతని తల్లికి సమాచారం అందించాడు. దీంతో అతన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ శ్రీకాంత్ అప్పటికే చనిపోయాడని డాక్టర్ నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుని తల్లి మాచర్ల అండాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

గండూరి కృపాకర్ సమాజ సేవలో రాణించి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు మిత్రులు కొనియాడారు. బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట ఇన్చార్జి కృపాకర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం స్థానిక 45 వ వార్డులో పలువురు మిత్రులు కేక్ కట్ చేసి ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సమాజసేవ కార్యక్రమంలో నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి తన వంతుగా సహకరిస్తున్న గండూరి కృపాకర్ భగవంతుడు దయతో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకొని ప్రజల మన్ననలు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సైదులు, అక్బర్, రాచకొండ శ్రీనివాస్, శ్రీరంగం రాము, బజ్జీలు శ్రీనివాస్, జూలకంటి నాగరాజు,తేరటపల్లి సతీష్, వంగవీటి రమేష్, యామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలికి జ్యోతిబాపూలే రాష్ట్రస్థాయి ప్రతిభ పురస్కారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఏనుగుల దోరి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న వేముల గీతాంజలి గౌడు కు జ్యోతిబాపూలే 193వ జయంతి పురస్కరించుకొని బుధవారం రాష్ట్రస్థాయి మహిళ ప్రతిభ పురస్కారం అందజేశారు. పంచాయతీ కార్యదర్శి గా మెరుగైన్కట్కన సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం, బీసీ, సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు రాష్ట్ర మహిళ శిశు మంత్రివర్యులు సీతక్క సారధ్యంలో జరిగిన సభలో జ్ఞాపిక శాలువాతో ఘనంగా సత్కరించారు. గీతాంజలి గౌడ్ గతంలో ఏనుగుల దోరి గ్రామంలో నీటి సమృద్ధి, ఆరోగ్య గ్రామ పంచాయతీగా జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు పొంది ఉన్నారు గీతాంజలి కు అవార్డు రావడం. పట్ల మండల ప్రత్యేక అధికారి వెంకయ్య ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్ గురువారం అభినందించారు.

నిరంతరం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని ఏనుగుల దోరి చిన్న నారాయణపురం పోతినేని పల్లె గ్రామాల్లో జరిగిన అభయ హస్తం గ్రామసభల్లో ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్ తహసిల్దార్ పద్మ మాట్లాడారు. ఈనెల 6న దరఖాస్తుల స్వీకరణ ముగిస్తుందని, అందుబాటులో లేని లబ్ధిదారులు మండల పరిషత్ కార్యాలయంలో గడువు తేదీ ముగిసిన తర్వాత కూడా అందజేయొచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో , ట్రాన్స్కో ఇంజనీర్ కే చంద్రశేఖర్ రావు, ఎంపీ ఓ సత్యనారాయణ పంచాయతీరాజ్ ఏఈ పాలమోహన్, ఆర్డబ్ల్యూఎస్ గ్రిడ్ ఏఈ సంతోష్, మండల వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ ఉపాధి హామీ ఈసీ రాంబాబు , పంచాయతీ కార్యదర్శి వేముల గీతం అంజలి అంగన్వాడి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-భువనగిరి

వచ్చే ఫిబ్రవరి 28 వ తేదీ నుండి నిర్వహించబడే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి గురువారం ఒక ప్రకటనలో కోరారు .వచ్చే ఫిబ్రవరి 1 తేదీ నుండి ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 16 నాడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీషు ప్రాక్టికల్ పరీక్ష, 17 న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్, 19 వ తేదీన ఎన్విరాన్మెంట్ పై పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు, విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షలను గమనించి సన్నద్ధం కావాలని కోరారు.

కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమం

భువనగిరిరూరల్ : భువనగిరి మండలంలోని చీమల కొండూరు, గౌస్ నగర్ గ్రామలలో ప్రజా పాలనలో కార్యక్రమంలో సర్పంచ్ జీలుగు కవిత సతీష్ పవన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ అనురాధదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరవెల్లి ఎంపిటిసి కంచి లలిత మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్నం శ్రీనివాస్, బీసా కృష్ణమూర్తి, మంగ ప్రవీణ్, నారికడప నర్సింగరావు, బెజ్జాల శ్రీనివాస్, సర్పంచ్ ఈర్ల పుష్ప కృష్ణ, ఉప సర్పంచ్ పోసిరెడ్డి, వార్డు సభ్యులు పాక అండాలు కొమురయ్య యాదవ్, గడసందుల మౌనిక కృష్ణ, శ్రీ గోపాలకృష్ణ గొర్రెల మేకల పెంపకం దారుల సొసైటీ చైర్మన్ పాక జహంగీర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ చిర్కమల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాపాలనను గాలికొదిలేసిన పీడీ

- నరదిష్టి తగిలిందని గణేషునికి ప్రత్యేక పూజలు
- అందరూ బాగుండాలని ఉద్యోగుల సమక్షంలో పూజ
- ప్రజలు, ఉన్నతాధికారులు ఆమె ప్రవర్తనపై ఆలోచించాలి...
- ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించేనా..!



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఏ ప్రభుత్వ కార్యాలయంలో నైనా అధికారులు, ఉద్యోగులు సమయానికి వచ్చి సమయపాలన పాటించి వారి, వారి విధులను నిర్వర్తించడం జరుగుతుంది. కానీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అందుకు భిన్నంగా నిలిచింది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం పూజలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ప్రస్తుతం డిఆర్డిఓ పిడిగా విధులు నిర్వహిస్తున్న అధికారిని బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి జిల్లా అధికారుల ఆదేశాలను బేకాతర చేస్తూ విధులను పక్కకు పెట్టి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనను గాలికి వదిలేసి కార్యాలయ పనివేళల్లో నర దిష్టి తగిలిందని, కార్యాలయం పై నరదృష్టి ఉందని అందుకు విఘ్నేశ్వరుని పూజలు చేస్తే బాగుంటుందని కార్యాలయంలో పూజలు చేయడం గమనార్హం.ఈ తరహా పూజలు తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ కార్యాలయంలో జరగడం లేదు. మహా అయితే వారంలో ఒకసారి పూజలు చేయిస్తారు తప్ప ఇతర ప్రత్యేక పూజలు ఎక్కడ జరగవు.ఐతే ఈ పూజలకు ప్రత్యేక కారణము ఉందంటూ వదంతులు బయటికి వస్తున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో జరిగిన, జరుగుతున్న అవినీతి, అక్రమాలు, పిడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ చేపట్టిన బదిలీలు, సిబ్బందిపై వేధింపులు తదితర కథనాలు వివిధ పత్రికలలో వస్తున్నాయనే కారణం తో కార్యాలయంలో నరదృష్టి దోషం పోవాలని శాంతి పూజ జరిగింది అనేది వాస్తవం.ఇక ఆ నోట ఈ నోట పడి విషయం బహిర్గతం కావడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.వాస్తవానికి డిఆర్డిఓ కార్యాలయంలో ఎప్పటినుండో గణేషుని ప్రతిమ ఉంది. ఆ ప్రతిమకు కార్యాలయ సిబ్బంది ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పూజలు చేస్తున్నారు.అయితే బుధవారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1: 30 గంటల వరకు కార్యాలయ పనివేళల్లో చేసిన ప్రత్యేకమైన పూజ మాత్రం చర్చకు దారి తీసింది. పూజా కార్యక్రమానికి హాజరుకావాలని పిడి నే స్వయంగా కార్యాలయంలోని అధికారులకు, సిబ్బందికి మెసేజ్ పెట్టి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. కార్యాలయ పని వేళల్లో పిడి విధులు నిర్వహించకపోవడమే కాక తమ విధులకు కూడా ఆటంకం కలిగిస్తుందని ఇదెక్కడి చోద్య అంటూ కార్యాలయ సిబ్బంది విమర్శిస్తున్నారు.పూజలు చేయడం తప్పు కానప్పటికీ పూజ చేయడానికి ఒక సమయం అంటూ ఉండదా అంటూ వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాన్ని పిడి సొంత అవసరాలకు ఉపయోగిస్తున్నారని పేర్కొనతున్నారు. వాస్తవానికి ఏ ప్రభుత్వ కార్యాలయం లో నైనా భిన్నమతస్తులు, కులస్తులు, విభిన్న మైన మనస్తత్వం కలిగిన వారు పనిచేస్తూ ఉంటారు. వారి ఆలోచన విధానాన్ని పరిగణలోకి తీసుకోకుండా తన ఇష్టానుసారంగా ఆదేశాలను జారీ చేసి పూజలో పాల్గొనాలని చెప్పడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఇకనైనా ఇలాంటి అధికారుల పనితీరుపై ఉన్నత ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అటు ఉద్యోగులను ఇటు ప్రజలను సమన్వయంతో పనిచేసే విధంగా ఆదేశాలు జారీచేసి ఈ అధికారిపై ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీచేస్తారని ఆశిద్దాం.

మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు విప్ జారీ చేసిన కంచర్ల

నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ గారిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన నేపథ్యంలో తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019 ప్రొవిజన్స్ ద్వారా...రూల్ 8 ప్రకారం బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిల్ సభులందరికీ విప్ జారీ చేశామని మాజీ ఎమ్మెల్యే నల్గొండ ఇంఛార్జి కంచర్ల భూపాల్ రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విప్ నోటీసులను రాతపూర్వకంగా సభ్యులకు ప్రత్యక్షంగా గాని, కుటుంబ సభ్యులకు గానీ, అందుబాటులో లేనట్లయితే ఇంటికి గాని ప్రదర్శిస్తూ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. చట్టసభలలో మూడింట రెండు వంతుల మంది సభ్యులు పార్టీ మారినట్లయితే విప్పు వర్తించదేమో కానీ స్థానిక సంస్థల సభ్యులకు ఇటువంటి నియమ నిబంధనలేమీ లేవని.. మొత్తానికి మొత్తంగా పార్టీ మారినప్పటికిని పార్టీ విప్ అందరికీ వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. విప్‌కు వ్యతిరేకంగా పని చేసినట్లయితే వారంలోపే జిల్లా ఎన్నికల అధికారి యైనా కలెక్టర్ వారి సభ్యత్వంపై వేటు వేస్తారనీ, దీంతో ఆ సభ్యులు వారి పదవులను కోల్పోవాల్సి వస్తుందని, మున్సిపల్ చట్టం-2019, న్యాయస్థానం కూడా ఇదే అంశాన్ని పేర్కొందని కంచర్ల భూపాల్ రెడ్డి గారు హెచ్చరించారు.కావున సభ్యులందరూ విప్ కు అనుగుణంగా ఓటు వేయాలని ఆయన కోరారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి

టీఎస్‌యూటీఎఫ్ నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు సిలివేరు నారాయణ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం నాంపల్లి ఎంఆర్సి లో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుర్వా రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, కె.సంజీవరావు, యుగంధర్, ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్, కార్యదర్శులు మెహతాబ్ ఘని, రజియుద్దిన్, గిరి, సతీష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం: ఎంఈఓ

నవతెలంగాణ-వేములపల్లి

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంఈఓ బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు భూక్యా లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సౌజన్యంతో మండలంలోని కేజీబీవీ, వేములపల్లి, రావులపెంట శెట్టిపాలెం, సల్కునూరు, ఆమనగల్లు, ఉన్నత పాఠశాలల్లో 300 మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, నవీన్ రెడ్డి, జహంగీర్, ప్రధానోపాధ్యాయులు రమేష్, సత్యనారాయణ, యోగేశ్వర చారి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ప్రత్యేక ప్రార్థన విడుదల

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రి పదవి రావడం పట్ల ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-నల్గొండటౌన్



క్రిస్టియన్లు సేవకు మారుపేరని ఉమ్మడి నల్లగొండ క్రైస్తవుల చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేకల భద్రాద్రి అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కష్టాలు తొలగిపోవాలని వారికోసం ఎప్పుడు ప్రార్థనలు నిర్వహిస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్రైస్తవులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని అన్నారు. నల్గొండ నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో క్రైస్తవుల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. 16 వేలకు మందికి పైగా క్రైస్తవులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి క్రైస్తవులు ఎల్లవేళలా అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పాస్టర్ పి.ఆర్ డేవిడ్, సిస్టర్స్ సిల్వియా డేవిడ్, ప్రవీణ్, విలియమ్స్, సామెల్, పురుషోత్తం, జేమ్స్, క్రిస్టఫర్, ప్రసాద్ సామెల్, కాశీమల్ల సరోజమ్మ, సుందర్ రాజ్, విజయ్ ,వినోద్, రంజిత్, మధుసూదన్, జాన్ పాస్టర్లు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం జాల గ్రామంలో ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పున్ రాజ్ సింగ్ మల్లయ్య, ఇస్తారి,గ్రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.